## అరవై ఏళ్ల సేవలకు సెలవ్

భారత వాయుసేన (ఐఏఎఫ్) గగనతలంలో ఒక శకం ముగియనుంది. ఆరు దశాబ్దాలకు పైగా భారత రక్షణ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన లెజెండరీ మిగ్-21 యుద్ధ విమానాలు తమ సుదీర్ఘ ప్రయాణాన్ని ముగించనున్నాయి. రేపటితో (శుక్రవారం) ఈ చారిత్రాత్మక ఫైటర్ జెట్‌కు వాయుసేన అధికారికంగా వీడ్కోలు పలకనుంది.

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక







సూర్యాపేట | శుక్రవారం | 26-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:195 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కాలం చెల్లిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- అవాక్కైన లబ్ధిదారులు.
- అధికారులు తీరుపై మండిపడుతున్న.. రాజకీయ నాయకులు... లబ్ధిదారులు

12




**నాగారం,సెప్టెంబర్ 25, నిజం చెపుతాం**

రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చెల్లని చెక్కులను పంపిణీ చేసి లబ్ధిదారులను ఆందోళనకు గురిచేసిన ఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలంలో చోటు చేసుకుంది. తుంగతుర్తి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్న బ్యాంకుకు వెళ్లగా బ్యాంకు వారు చెక్కు చెల్లదని మూడు నెలల గడువు దాటిపోయిందని చెప్పడంతో లబ్ధిదారులు అవాక్కయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిల కోసం ప్రవేశపెట్టిన బృహత్తర పథకం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నవ్వుల పాలయ్యింది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి


### భారీ వర్షాలు.. కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్25, (నిజం చెపుతాం)**

రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.అవసరమైతే ఆయా చోట్ల లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, అలాగే ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాగా, ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.



## డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త రూల్స్

- డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ కొత్త మార్గదర్శకాల ముసాయిదా విడుదల
- 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు
- కొనసాగనున్న ఎస్ఎంఎస్ ఓటీపీ విధానం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

దేశంలో డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక చర్యలు చేపట్టింది. ఆన్‌లైన్ లావాదేవీల నిర్ధారణకు సంబంధించిన నూతన మార్గదర్శకాల ముసాయిదాను గురువారం విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం అందరూ ఉపయోగిస్తున్న ఎస్ఎంఎస్ ఆధారిత ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) విధానాన్ని మాత్రం తొలగించడం లేదని ఆర్బీఐ స్పష్టం చేయడం గమనార్హం.



## ఎమ్మెల్యే పర్యటలో ఎస్సై నిర్లక్ష్యం..?

- ఎమ్మెల్యే వెంట ఉండి రక్షణ కల్పించాల్సింది పోయి బయట ఉండి బాత కాని
- ఎస్పీ తనచుట్టమని చెప్పుకుంటూ మండలంలో హల్చల్ ..?

దళిత ఎమ్మెల్యే పై ఎస్ ఐ చిన్నచూపా...?

12

**హైదరాబాద్,సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కోసం గురువారం నాగారం మండలంలోని ఎం ఆర్ సి భవనంలో నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ
- ఆదిలాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు



**హైదరాబాద్,సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఈ రోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- రేపటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- ఎల్లుండి ఒడిశా-ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే ఛాన్స్

**సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్ష సూచన వెలువడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పలు జిల్లాలకు భారీ నుంచి అతిభారీ వర్షాల హెచ్చరిక జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది

### తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారు: కేటీఆర్

- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు
- అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్25, (నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు.

## ఇంటర్ విద్యలో కీలక మార్పులు

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి మారనున్న ఇంటర్ సిలబస్, పరీక్షల విధానం
- నవంబర్ నుంచి విద్యార్థులకు ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు




**హైదరాబాద్,సెప్టెంబర్25, (నిజం చెపుతాం)**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టింది. భవిష్యత్ టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా, వచ్చే నవంబర్ నెల నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పై తరగతులు ప్రారంభించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రకటించారు.

## గ్రూప్ 1 తుది ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ

### టాప్ 10 ర్యాంకర్లు అందరూ ఆర్డీఓలకు ఎంపిక



**హైదరాబాద్,సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

రాష్ట్రంలోని 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిన్న అర్ధరాత్రి తర్వాత విడుదల చేసింది. హైకోర్టు తాజా ఉత్తర్వులతో నియామక ప్రక్రియ కొనసాగించేందుకు మార్గం సుగమం కావడంతో, కమిషన్ తుది ఎంపికల జాబితాను విడుదల చేసింది.కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. మొత్తం 563 ఖాళీలకు గాను 562 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు.



## రష్యాతో యుద్ధం ముగిశాక పదవిని వదిలేస్తా

- అధ్యక్ష పదవికి పోటీ చేయడం తన లక్ష్యం కాదన్న జెలెన్‌స్కీ
- యుద్ధాన్ని ముగించడమే తన లక్ష్యమని స్పష్టీకరణ
- ఎవరు బతకాలో ఆయుధాలు నిర్ణయిస్తున్నాయని ఆందోళన

**సెప్టెంబర్25,(నిజం చెపుతాం)**

రష్యాతో యుద్ధం ముగిసిన అనంతరం తాను పదవిని వదులుకుంటానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాతో యుద్ధాన్ని ముగించడమే తన ప్రధాన లక్ష్యమని, అధ్యక్ష పదవికి పోటీ చేయడం కాదని ఆయన స్పష్టం చేశారు.

# బి. జె. పి ఆధ్వర్యములో సేవ పక్వాడా, పండిట్ దీనదయాళ్ జన్మదినము

**- గ్రామ పంచాయతి కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత**





డిండి సెప్టెంబర్ 25, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో నేడు భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా (సేవ పక్వాడా)భాగంగా గ్రామ పంచాయితీ కార్మికులకు మోదీ కానుకగా నూతన వస్త్రాలను ఇవ్వడం జరిగింది. అనంతరం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సేవా పక్వాడ్ పేరుతో నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అందులో భాగంగానే ఈరోజు దిండి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు 12 సంవత్సరాల నరేంద్ర మోడీ గారి సుపరిపాలన క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు అందిందని భవిష్యత్తులో ఇంకా ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా ఆ భగవంతుడు నరేంద్ర మోడీ గారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకున్నారు. చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందిన్నాడే నిజమైన స్వాతంత్రం అని పేర్కొన్న మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సింకారు సైదాజీ. మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక. పట్టణ బిజెపి అధ్యక్షులు బాదమూని సాయి గౌడ్. రాఘవేందర్. దండేడ్కర్ శీను. అమృత్.కటికర్ల అంజి. వావిళ్ళ శ్రీశైలం. పోలం సాయి. కామోజు అనీష్. బల్మూరి సందీప్.గుణముని వంశీ. తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు యువకునికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**- హరీష్ రావు చేతుల మీదుగా స్వీకరణ.**



ఆలేరు సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కు చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా ఉ ద్యోగం చేస్తూనే తనలాగ నిరుపేద కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్ (టిజీ %ు% ఏపీ) వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ఉచితంగా బుక్స్,షూస్,ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా సమాజ సేవ చేస్తున్నందుకు గాను తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు లభించిందని హరీష్ రావు గారు అవార్డు జ్ఞాపికను సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ కు అందజేస్తూ అభినందించారు.ఇలాంటి మరెన్నో అవార్డులను అందుకోవాలి అని ఇలానే ప్రతి యువకుడు దేశానికి సేవచేయాలి అని కొనియాడారు.

# ఆలేరు కుమ్మర సంఘం కొత్త పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ఆలేరు సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం రోజున కుమ్మర సంఘం పట్టణ కమిటీ ఎన్నికలు ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో జరిగాయి.జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో-కన్వీనర్ జివిలిక పల్లి సత్యనారాయణ,మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి మహేందర్,గంగాధరి పరమేశ్వర్,గంగాధరి శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల్లో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా కొరుటూరి ఇస్తారి,అధ్యక్షుడిగా కొరుటూరి ఉపేందర్,ఉపాధ్యక్షుడిగా కొరుటూరి కిష్టయ్య,ప్రధాన కార్యదర్శిగా కొరుటూరి సిద్ధిలింగం,కోశాధికారిగా కొరుటూరి సత్యనారాయణ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మర కులస్తులు చరిత్రలోనూ,నేటి కాలంలోనూ మట్టి పనులు,శిల్పకళలతో సమాజానికి సేవలందిస్తున్నారు.యువత చదువులో,ఉద్యోగాల్లో ముందుకు రావడానికి సంఘం మార్గనిర్దేశం చేస్తోంది.కొత్తగా ఏర్పడిన కమిటీ గ్రామాలు,పట్టణాల స్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది.అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,బడ్జెట్ ప్రయోజనాలు మన సమాజానికి చేరేలా పనిచేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్,పటేల్ గూడెం అధ్యక్షుడు గణేష్,శనిగరం హరీష్,కోరుటూరి నరసింహులు (పి),కోరుటూరి నరసింహులు (ఎ),కోరుటూరి నరసింహులు (ఇ),కొరుటూరి రాములు,కోరుటూరి లక్ష్మణ్,కొరుటూరి శ్రీనివాస్,కోరుటూరి భాస్కర్,కోరుటూరి చంద్రమౌళి,కొరుటూరి ఉప్పలయ్య,కొరుటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,సెప్టెంబర్25(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రానికి చెందిన మారోజు జయమ్మ మరియు గడ్డం లక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి.ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమిల మహేందర్ గౌడ్,వెంకన్న, రంగాచారి,కోటయ్య, కృష్ణ,అవినాష్,నాని, ప్రశాంత్,ప్రవీణ్,మధు,గణేష్,ఈశ్వర్,భాను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ నాయక్ సేవలు మరువలేనివి

**- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం,జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**




సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని కడప గండి తండా గ్రామపంచాయతీకి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ సాల శంకర్ నాయక్,సేవలు మరువరానివి తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప గండి తండా మాజీ సర్పంచ్,శంకర్ నాయక్ ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి వ్యవసాయ భూమి వద్ద విగ్రహం ఆవిష్కరణకు హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు.గ్రామ సర్పంచి గా తన భార్య కారంటోతు సాలా,ను ఏకగ్రీవంగా గ్రామస్తులందరి సహకారంతో చేసుకుని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకొనిపోయి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది గ్రామానికి ఉత్తమ సర్పంచ్ అవార్డును సాధించారు.గ్రామంలో అభివృద్ధి చేసిన పనులకు ప్రభుత్వ బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడం వలన అనారోగ్యం పాలై వారు అర్ధాంతరంగా మరణించారని అన్నారు.వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధవోని శ్రీనివాస్ గౌడ్,కరంటోతు గణేష్,జగ్రామ్,రవి,రాజు,రాము,శ్రీను, నవీన్,సురేష్,తదితరులు,పాల్గొన్నారు.

# ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ భారత జాతీయ మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం



మోటకొండూరు: సెప్టెంబర్ 25(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ భారత జాతీయ మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ మహిళా సమైక్య మోట కొండూరు మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ హాజరై బతుకమ్మ చీరలు తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలి ప్రజలకు అందించే ప్రతి పథకం కొరిమిలు పెట్టడం మంచిది కాదు మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలుగా మహిళలకు ఇస్తున్న చీరలు తెలంగాణలో మహిళలందరికీ ఇచ్చి మహిళలు అందరినీ గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోటకొండూరు మండలలో ముత్తిరెడ్డిగూడెంలో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కేవలం సమబావన సంఘాల సభ్యులకు మాత్రమే చీరలు పంపిణీ చేస్తానంటూ ప్రచారం జరుగుతుంది ఇది ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం వల్ల ఒక రకంగా వారిని అవమానపరిచినట్టే అని అన్నారు ఇప్పటికైనా తన తప్పును గుర్తించి రాష్ట్రంలో మహిళలందరికీ దసరా కానుక చీరలు పంపిణీ చేయాలని ఆమె కోరినది కొంతమందికి లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువగా జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులకు గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ మహిళా సమైక్య సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు పసుల కమలమ్మ,మంచాల పద్మ,బండి అనుసూర్య మంచాల,సత్యమ్మ పల్లపు,మల్లమ్మ మంచాల సువర్ణ,సంఘపాక శివమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం



భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్25:(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రేవణపల్లి గ్రామంలో మాల యువజన సంగం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ రోజు కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు, గ్రామ మాజి సర్పంచ్లు,కుల పెద్దలు, మహిళలు, యువకులు సమక్షంలో పాల్గొన్నారు. శ్రీపోచమ్మ తల్లి మాలల కుల దైవం.గ్రామ దేవత కావడం వల్ల గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి పూజ శంకుస్థాపన సందర్భంగా ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు, దాతలు విరాళాలు ఇవ్వాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ ఆలయం గ్రామంలో సుఖశాంతులు, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న హరీష్ రావు



యాదగిరిగుట్ట,సెప్టెంబర్25(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు భక్తులతో కలిసి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షణ అనంతరం కొండపైకి చేరుకొని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.అర్చకులు,అధికారులు ఆలయం మర్యాలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.స్వామి అమ్మ వారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వేదఆశీర్వచనము అందించగా,ఆలయ సూపరిండెంట్ రాజన్ బాబు స్వామి వారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత రెండు నెలలుగా వేతనాలు అందని ఉపాధి సిబ్బంది




మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని గత రెండు నెలల నుంచి ఉపాధి హామీ సిబ్బంది యొక్క గౌరవ వేతనాలు రానందున ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి మీ యొక్క సమస్యను త్వరలో పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మల్లేష్, ఇన్చార్జి ఏపీవో ఇండ్ల నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ నవనీత, అలివేలు తదితరులు పాల్గొన్నారు...

# “పూలే - అంబేద్కర్ ల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి కంకనబద్ధులు కావాలి”

**- మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 25(నిజం చెపుతాం)మహనీయులు జ్యోతిరావు పూలే – బాబాసాహెబ్ అంబేద్కర్ ల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి కంకనబద్ధులు కావాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. రేపటినుండి అయిదు రోజులపాటు మహారాష్ట్రలో జరిగే పూలే అంబేద్కర్ స్ఫూర్తి యాత్రకు భువనగిరి లోని పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు భానోతు భాస్కర్ నాయక్,దొడ్డి యాదగిరిలు బయలుదేరుతున్న సందర్భంగా వారికి కండువాలు వేసి అభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహనీయుల జీవితం,ఉ ద్యమ విషయాల పట్ల ప్రతీఒక్కరికి అవగాహన కలిగిఉ ండాలని,అందుబాటులో భాగంగానే స్ఫూర్తి యాత్రకు భువనగిరి నుండి మహారాష్ట్ర బయలుదేరుతున్న వారు పూలే, అంబేద్కర్ ల యొక్క జీవిత చరిత్ర లను తెలుసుకుని వారి ఉద్యమ స్ఫూర్తిని తిరిగి ఇక్కడి సమాజానికి తెలియజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు సురుపంగ శివలింగం,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అందే సాయి మరియు ఉద్యోగ సంఘాల మిత్రులు పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తి యాత్రలో పాల్గొనేందుకు భువనగిరి నుండి మహారాష్ట్ర బయలుదేరి వెళ్తున్న దొడ్డి యాదగిరి,భానోతు భాస్కర్ నాయక్ గార్లు. బయలుదేరే ముందు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లో మహనీయులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కండువాలు వేసి అభినందలను తెలిపారు.ఈకార్యక్రమంలోఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్,సురుపంగ శివలింగం,అందే సాయితో పాటుగా ఉద్యోగ మిత్రులు పాల్గొన్నారు.

# జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు





ని ్ ం ని ా ్ధ ని ్
నారాయణపురం,సెప్టెంబర్25,(నిజం చెపుతాం): ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,పాల్గొని వారి చిత్రపతానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం నరేంద్ర మోడీ,75వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం ముందు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,జిల్లా నాయకులు నందగిరి జగత్ కుమార్,గౌల్లూరి యాదగిరి సాగర్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు ఎలిజాల శీను,సుర్వి వెంకటేష్ గౌడ్,కార్యదర్శులు జక్కర్తి నరసింహ ముదిరాజ్,నర్రి లక్ష్మీనరసింహ,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ల గిరిబాబు గౌడ్,గంజి సునీల్,అంతటి శ్రీనివాస్ గౌడ్,పందుల వెంకటేష్ గౌడ్,దోటి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామ్ రెడ్డి





చౌటుప్పల్,సెప్టెంబర్25(నిజం చెపుతాం):స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమంలో భాగంగా గురువారం చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో లిసఫాయిమిత్ర సురక్ష శివర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిశుద్ధ కార్మికులందరికి దుస్తువులు,రెయిన్ కోట్ లను కమిషనర్ జి.వెంకట్రామ్ రెడ్డి వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్ధ్య కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని,చౌటుప్పల్ పట్టణానికి మంచి పేరును ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి జూనియర్ అసిస్టెంట్ రవీందర్,వార్డ్ ఆఫీసర్లు,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,మెప్మా టిఎంసి కవిత,జవాన్ నరసింహ, అంజయ్య,పారిశుధ్ధ్య, విద్యుత్,వాటర్ సప్లై విభాగం కార్మికులందరూ పాల్గొన్నారు.

# అభివృద్ధి శిలపాలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో**

**- మునుగోడు ఎస్ఐకి వినతి పత్రం అందజేసిన మునుగోడు మండల బిఆర్ఎస్ నాయకులు**



మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేశారు, వెంటనే అధికారులు చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని బి ఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు...

# టెక్స్ టైల్ పార్కులో ఉత్పత్తి ధరకే విక్రయాలు





చౌటుప్పల్,సెప్టెంబర్25 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురంలోని టెక్స్ టైల్ పార్కులో వస్త్రాలను,దుస్తులను ఉత్పత్తి ధరకే వినియోగదారులకు అమ్మడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ ఏడి అన్నదేవర శ్రీనివాసరావు అన్నారు. దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కు సాధారణ సదుపాయాల కేంద్రం (సి.ఎఫ్.సి)లో విక్రయ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ..ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం 50 ఎకరాల విస్తీర్ణంలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో తయారుచేసిన వస్త్రాలు,దుస్తులు,ఫ్యాషన్ ఉత్పత్తులు లాభం లేకుండా ఉత్పత్తి చేసిన ధరకే వినియోగదారులకు అమ్మడానికి ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ పార్కులో స్థలాలు పొందిన వారు తమ యూనిట్లను ప్రారంభించినట్టయితే మరింత మందికి ఇక్కడ ఉపాధి లభిస్తుందని తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఉపాధి పొందేందుకు ఈ ప్రాంగణంలోనే కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారు.టి. జి. ఐ. ఐ. సి. డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని మాట్లాడుతూ..టెక్స్ టైల్ పార్కు నిర్వహణ బాధ్యతలను తమ సంస్థకు అప్పగించినట్టయితే తమ నిబంధనలకు అనుగుణంగా దీన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం.గోపాలరావు, టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్,టీజీ ఐఐసీ,ఐలా సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.కే.డి.ప్రసాద్,పరిశ్రమల నిర్వాహకులు కే.కృష్ణమూర్తి,వేణు, రీజీమా,చిట్టిబాబు,శ్రవణ్ కుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతలో ప్రతీ పౌరుడి పాత్ర కీలకం



ఆలేరు సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం) కమీషనర్ %ఢ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ %ఢ% మెజిస్ట్రేట్,యాదాద్రి భువనగిరి ఆదేశాల ప్రకారం, గురువారం ఆలేరు పట్టణంలో స్వచ్ఛతా హి సేవా-2025 మరియు స్వచోత్సవ్ ఒక రోజు,ఒక గంట,ఒక సాత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం పట్టణ పరిశుభ్రతను పెంచడం మరియు స్థానికులకు స్వచ్ఛతపై అవగాహన ఇవ్వడం లక్ష్యంగా పెట్టబడింది.కార్యక్రమం 4వ వార్డు,పాత వి.ఆర్ కాలేజీ వెనక మరియు 9వ వార్డు పోచమ్మ గుడి వద్ద నిర్వహించబడింది.స్థానిక అధికారులు,పారిశుద్య కార్మికులు మరియు ఆర్.పీలూ పాల్గొన్నారు.కార్యక్రమనికి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,బి.జగన్ మోహన్ (మెనేజర్),వార్డు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యకరంగా ఉంచటంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత కీలకమని,ఇలాంటి కార్యక్రమాలు ప్రతి వార్డు స్థాయిలో తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం,వాగులు,రోడ్లు,పబ్లిక్ స్థలాలను పరిశుభ్రంగా ఉంచే నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా ఉంచబడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు మరియు ఇలాంటి కార్యకలాపాలు తరచుగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిశుభ్రతలో స్థానికుల పాత్ర మరింత పెరుగుతుందని ఆశాజనకంగా తెలిపారు.

# బిజెపిని విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీకి లేదు

–బిజెపి మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్



వలిగొండ సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)బిజెపిని విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీకి లేదని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ విమర్శించారు. వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ శిక్షణా తరగతుల్లో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు బందారు రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో మతం పేరుతో రాజకీయాలు చేసి ప్రజల మధ్యన విద్వేషాలు సృష్టిస్తుందని అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు. మీరు పాలిస్తున్నటువంటి కేరళ రాష్ట్రంలో స్వయం సేవకుల పైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పైన జరుగుతున్నటువంటి దాడులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడండని, మైకు దొరికింది కదా అని ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అయినా దేశంలో 18 రాష్ట్రాలను పాలిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీని మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తుందనడం సిగ్గుచేటని బిజెపి పార్టీ సిద్ధాంతాలను విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీకి లేదని తీవ్రంగా విమర్శించారు.

# బానిసల కాలం నాటి ఆలోచనలను ప్రేరేపిస్తున్న మనువాదన్ని వ్యతిరేకించాలి





**- మహిళా హక్కుల సాధనకై ఉద్యమించాలి**

**- ఐద్వా జిల్లా అధ్యక్షులు అవ్వారు రామేశ్వరి**

చౌటుప్పల్,సెప్టెంబర్25 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోబుధవారం ఐద్వా చౌటుప్పల్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 13వార్డ్ లొ నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా ఐద్వా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలతో బతుకమ్మ ఆట పాటల్లో పాల్గొని,తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములను,పెత్తందారులను వ్యతిరేకించి స్వేచ్ఛగా ఆడి పాడుకునే చైతన్యం కల్పించింది కమ్యూనిస్ట్ పార్టీ అని గుర్తు చేశారు.ఆ జ్ఞాపకాలను చేరిపివేసేందుకు బానిస కాలం నాటి మనువాదన్ని కొందరు ముందుకు తెస్తున్నారని,మహిళలు మేల్కొని చైతన్యవంతమై హక్కుల సాధనకు ఉద్యమించి,పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలొ ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు దొడ్ల అండాలు,బత్తుల జయమ్మ,సభ్యులు సునంద మరియు మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటికి ఆర్థిక సహాయం అందించిన అయిలి మారుతీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 25: భూపాలపల్లి మండలంలోని నందిగామ గ్రామంలోని ఆదివాసికి చెందిన బొద్దు స్వామి ఇటీవల క్యాన్సర్ వ్యాధితో చనిపోవడం జరిగింది. అతనికి భార్య ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆ ఊరిలోని యువత ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ కి విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 4,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే వారి పిల్లల చదువు విషయంలో కూడా అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# పల్లివాడ పారిశుధ్య కార్మికులకు దసరా కానుక

**- నూతన వస్త్రాలు పంపిని చేసిన మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్**



రామన్నపేట సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)మండల పరిధిలోని పల్లివాడ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు దసరా పండగ సందర్భంగా నూతన వస్త్రాలను మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ దంపతుల సహకారంతో గురువారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి నగేష్ మాట్లాడుతూ నిత్యం గ్రామంలో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. వస్త్రాలను స్వీకరించిన గ్రామ పంచాయతి కార్మికులు కల్లూరి సైదమ్మ-నగేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మంద నర్సయ్య, బాషాబోయిన మత్యగిరి, దండిగ సైదులు, బట్టు ఇస్తారమ్మ, పావిరాల అలివేలు, మోత్కూర్ పూలమ్మ, బట్టు మీనయ్య, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి పావిరాల మత్యగిరి, మాజీ కార్యదర్శి జానపాల లక్ష్మణ్, బైకాని నర్సింహా, గట్టు నర్సింహా, జనపాల రమేష్, బైకాని స్వామి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి



జడ్చర్ల సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ (పూర్వం భారతీయ జన సంఘ్) హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్త, ఏకత్మత మానవతా వాదం ప్రతిపాదకుడు, సుఖ సంతోషాలతో వర్ధిల్లి ఆధ్యాత్మిక దృష్టితో మనవసేవ చేయడమే సరిఅయిన జీవన విధానమని సూచించిన మహనీయుడు పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని, జడ్చర్ల పట్టణ బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.పండిత్ దీనదయాల్ ఉ ఎ ా ద , ా ృ య ్ ం లోచనలనుస్మరించుకున్నారు.ఆయన చెప్పిన ఏకత్మ మానవతా వాదం సిద్ధాంతాన్ని ప్రస్తుత సమాజానికి అ న్వ ం ు ం చ ్ ు కో ా ల ని పిలుపునిచ్చారు.బిజెపి నాయకులు దేశ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించేందుకు ప్రతిజ్ఞ చేశారు.జడ్చర్ల పట్టణంలో బిజెపిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్లి కిసాన్ మోచ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, పట్టణ ఇంచార్జ్ బలవర్ధన్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్,బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పిట్టల నరేష్ కృష్ణరెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహేష్ కుమార్ స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు.సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఎంబి పట్టణంలోని గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి సంస్థాన వారసుడిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)గురువారం రోజు వనపర్తి సంస్థాన వారసుడైన శ్రీ రాజా కృష్ణదేవరావు ని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ నాగవరం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు.450సంవత్సరాలకు పైగా సాగిన వనపర్తి సంస్థాన విశేషాలను గూర్చి వారు మాట్లాడుకున్నారు. సంస్థానాధీశులు తమ పాలనా కాలంలో ప్రజలకు అవసరమైన వ్యవసాయ వాణిజ్య తాగు సాగునీటి సౌకర్యాలు కల్పించడమే గాక సాహిత్య సాంస్కృతిక సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేసిన వివరాలను గుర్తుకు చేసుకున్నారు.”సూగూరు సిక్క”పేరున వనపర్తి సంస్థానానికి ప్రత్యేక కరెన్సీని ఏర్పాటు చేసుకొని అది నిజాం రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యేలా అనుమతులు ఉండేవని తెలిపారు. వనపర్తి పట్టణ మరియు జిల్లాలోని శాంతి భద్రతల గురించి రాజా కృష్ణదేవరావు ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు.ఏదేని అవసరమైనపుడు తమవంతు సహకారం అందజేస్తామని రాజా వారు ఎస్పీ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

# పోలీసు పెట్రోల్ బంక్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పోలీసు పెట్రోల్ బంక్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో నాణ్యత, పరిమాణం ఎక్కడ కూడా తగ్గకుండా ఇందనాన్ని పోలీసు పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డిజిలు 24 గంటలు అందుబాటులో ఉంటుంది కాబట్టి వాహనాలలో నాణ్యమైన, కల్తీ లేని పెట్రోలును లేదా డీజిల్ ను వాడితేనే ఇంజన్ చాలాకాలం నడుస్తుంది. రిపేర్లు తగ్గిపోతాయి, అనవసర ఖర్చులు తగ్గుతాయి, సమయం వృధా కాదు, నాణ్యతాప్రమాణాలను పాటించే డీజిల్, పెట్రోల్ వాహన యజమానులు, రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డి సి డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, సిసిఎస్ సీఐ, రవిపాల్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి రూ.12.5 కోట్లు మంజూరుఅభివృద్ధి పనులకు నిధులు ఇచ్చిన ప్రభుత్వం

**- ఈ నిధులతో రోడ్లు, డ్రైన్ల పనులు చేపడతాం ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి**



జడ్చర్ల సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)మరిన్ని నిధులను పట్టణానికి తీసుకొస్తాంపాత బజారుతో సహా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాంఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్ల పట్టణం పరిధిలో రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూ.12.5 కోట్లు మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ ఆర్.టీ నెంబర్ 541 ను జారీ చేసినట్లు తెలిపారు. ఇవి కాకుండా మున్సిపాల్టీకి మరిన్ని నిధులు మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు.జడ్చర్ల పట్టణంలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, పార్కుల అభివృద్ధి పనుల కోసం పంపిన ప్రతిపాదనల్లో భాగంగా ప్రస్తుతం రూ.12.5 కోట్లు మంజూరు అయ్యాయని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఇది కాకుండా పట్టణ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడానికి మరో రూ.12.5 కోట్ల ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని ఈ నిధులు కూడా మంజూరు చేయించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి కోసం రూ.70 కోట్లు మంజూరు చేయాలని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు. ఈ నిధులన్నీ మంజూరైతే జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. గత ఏడాదిలో టీయుఎఫ్ ఐడిసి పథకం కింద రూ.22 కోట్లు మంజూరు అయిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఈ నిధులతో పట్టణంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైన్ల పనులు కొనసాగుతున్నాయని, ఇదే నిధులతో చేపట్టనున్న వరద కాల్వలు (స్ట్రామ్ వాటర్ డ్రైన్స్) కు సంబంధించిన టెండర్ పనులు పూర్తి కాగా, వీటికి సంబంధించిన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం మంజూరైన రూ.12.5 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల విషయంలో జడ్చర్ల పాత బజార్ ప్రాంతానికి అధిక ప్రాధాన్యతనిస్తామని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే కావేరమ్మ పేట, హౌసింగ్ బోర్డ్ కాలనీ తో పాటు ఇతర ప్రాంతాల్లోని సమస్యలు అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జడ్చర్ల ప్రాంతంలో గత రెండు దశాబ్దాల కాలంలో లే అవుట్లు చేసి ప్లాట్లు విక్రయించిన ప్రాంతాల్లో నిబంధనల ప్రకారంగా ఆయా లే అవుట్లను వేసిన వారే వాటిలో రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు ఇతరత్రా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సి ఉండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలు రియల్టర్లతో కుమ్మక్కై మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయకుండానే వారికి అన్ని అనుమతులు ఇచ్చేసారని విమర్శించారు. ఇప్పుడు ఆయా ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసే భారం తమపైనే పడిందని అనిరుధ్ రెడ్డి వాపోయారు. ముందుగా పట్టణంలోని పాత బజారుతో సహా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసిన కొత్త లేఅవుట్లలో అభివృద్ధి చెందిన నివాసిత ప్రాంతాల్లోనూ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు.

# పిల్లల భద్రత - మన అందరి బాధ్యత

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**- పండుగ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా ఎస్పీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)విద్యార్థులు భవిష్యత్తు భారతావనికి వారె పునాదులని, వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి సంవత్సరం దసరా సెలవులలో ఎంతో మంది అమాయక విద్యార్థులు ఆకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని కన్నా వారికీ కడుపుకోత మిగిలిస్తున్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.తల్లితండ్రులు ఈ క్రింది సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ పిల్లల కొరకు వారి భవిష్యత్తు కొరకు అహర్నిశలు కష్టపడే తల్లిదండ్రులు సెలవు దినాల్లో పిల్లల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా వారిని కాపాడుకోవాలి.బైకుల, కార్ల యొక్క తాళం చెవులు వారికి కనపడే విధంగా పెట్టరాదు. సరదాగా కూడా చేతికి ఇవ్వరాదు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలి .ఒకవేళ నియమిత కాలం కొరకు మొబైల్ ఫోన్ ఇచ్చినా, వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. పేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు,ఫోటోలు పోస్ట్ చేయవద్దని చెప్పాలి. తల్లితండ్రులు,పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలను దూర ప్రాంతాలకు ,పిక్నిక్ లకు ,టూర్ లకు పంపరాదు.సెలవు దినాల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగం లో శిక్షణ ఇప్పిస్తూ,ఇంటిలో ఉన్నప్పుడు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు నైతిక విలువల గురించి తెలియజేస్తుండాలి.పండుగ వేళల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అన్న విషయాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా గమనించాలి.అలాగే పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల అపరిచితుల నుండి ఫోన్ కాల్స్ రావచ్చును. దాంతో మోసపూరిత చర్యలు, సైబర్ మోసాలు జరగవచ్చునని హెచ్చరించారు.ప్రమాదం జరిగిన తర్వాత బాధపడేకంటే ముందే జాగ్రత్తపడి సంతోషంగా ఉండటం మంచిదిఎస్పీ సూచించారు.

# సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో.. తల్లిదండ్రులు- అధ్యాపకుల సమావేశం..



రామగుండం సెప్టెంబర్ 25, (నిజం న్యూస్) జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పనసెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల - అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో.. సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లిదండ్రుల - అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం ద్వారా,విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని,ఈ సమావేశాల ద్వారా..విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై, విద్యార్థులు అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో.. పేర్కొన్నారు.

# ఘనంగా..పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు





రామగుండం సెప్టెంబర్ 25, (నిజం న్యూస్) పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా..రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో,వారి చిత్రపటానిక బిజేపి నాయకులు పూలమాలు వేసి,వారి కి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని,బిజేపి పెద్దపల్లి జిల్లా నాయకులు సోమారపు లావణ్య మాట్లాడుతూ...దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప భారతీయ తత్వవేత్త,ఆర్థికవేత్త, చరిత్రకారుడు, పాత్రికేయుడు, సామాజికవేత్త,రాజకీయ శాస్త్రవేత్త,భారతీయ జనసంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు మరియు బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మా మానవతావాదం, అంత్యోదయను ప్రవచించిన పండిత్ దీన్ దయల్ అని,వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ..కొనసాగించాలని కోరడం జరిగింది.అదే విదంగా..సుల్వ లక్ష్మినర్సయ మాట్లాడుతూ...దేశం అంత వారి శత జయంతి ఉత్సవాలు మన దేశా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో..ఘనంగా జరుగుతున్న యి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో..బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మీ నరసయ్య,మహావది రామన్న,సోమారపు అరుణ్ కుమార్,అడ్వకేట్ సితకారి చంద్రశేఖర్, ఎయిర్టెల్ సునీల్,ఆరె మధు,రాజమల్లు, శ్రవణ్,కుమారస్వామీ బూడిదసతీష్,సతీష్ బూడిద రమేష్,మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషి తో.. స్వచ్ఛత సాధ్యం




రామగుండం సెప్టెంబర్ 25, (నిజం న్యూస్)నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామిసమిష్టి కృషితో.. స్వచ్ఛత సాధ్యమని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని అన్ వెంకట స్వామి అన్నారు.స్వచ్ఛతా హీ సేవలో భాగంగా.. గురువారం గోదావరి నది పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన“ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్: నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్” కార్యక్రమంలో..నగర పాలక సంస్థ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొని సమగ్ర పరిశుభ్రత డ్రైవ్ చేపట్టి ఒడ్డున ఉన్న ప్లాస్టిక్,చెత్త ఏరి వేశారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో..ఆయన మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం,ఒక మైలు రాయి అని అన్నారు.ఈ కార్యక్రమం సమిష్టి కృషి శక్తి ని నిరూపించిందని అన్నారు.నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ప్రియ దర్శిని,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ,కరుణా కర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గద్దరన్న యాదిలో చోటు దక్కిన పడిదం రాజేందర్ గేయం

**- గోరేటి వెంకన్న, మిత్ర వంటి ప్రముఖులతో పాటుగా అక్కల్ చెడ కవి రచన**

**- గ్రామీణ గాయకుడి గళం %-% గద్దరన్న స్మారకంలో ప్రతిధ్వనించింది**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 25 నిజం న్యూస్ప్రజాయుద్ధ గీతాల తార, విప్లవ కవి గద్దరన్న అమరత్వానికి స్మారకంగా గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "పాలదార గద్దర్ యాదిలో" అనే పుస్తకం వెలువడింది. ఈ సంకలనంలో చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన కవి%-%గాయకుడు పడిదం రాజేందర్ రచించిన "తూరుపు పొద్దయ్ పొడిసెనో గద్దరన్న" అనే పాటకు స్థానం లభించింది. ఈ పుస్తకంలో తెలంగాణకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు, గాయకులు, కవులు గోరేటి వెంకన్న, మిత్ర, యశ్పాల్, అభినయ శ్రీనివాస్ వంటి అగ్రశ్రేణి సాహిత్యకారుల పాటలతో పాటు తన రచన చోటు చేసుకోవడం తమ జీవితంలో గొప్ప అవకాశమని పడిదం రాజేందర్ పేర్కొన్నారు. గద్దరన్న పాటలలో నిక్షిప్తమైన విప్లవ జ్వాలను తాను చిన్ననాటి నుంచే ఆరాధిస్తూ వచ్చానని, అలాంటి మహానుభావుని జ్ఞాపకాల పుస్తకంలో తన రచన ప్రచురితమవడం గర్వకారణమని తెలిపారు. ఈ పుస్తకాన్ని గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ శాంత సిన్హా, సంస్థ సెక్రటరీ సూర్యకిరణ్ కృషితో, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెలకన్నల ఆధ్వర్యంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పడిదం రాజేందర్, ఈ అవకాశం తనకు లభించడం వెనుక ఫౌండేషన్ విశ్వాసం, సాహిత్య మైత్రి కారణమని కృతజ్ఞతలు తెలిపారు. గద్దరన్న వారసత్వం %-% కొత్త తరం కవుల కీర్తనప్రజా గీతాల మాధుర్యంతో గద్దర్ అనేక తరాలకు ప్రేరణగా నిలిచారు. ఆయన పాటల్లోని విప్లవ ధ్వని, సామాజిక న్యాయం కోసం నడిపిన ఉద్యమ స్ఫూర్తి కొత్త తరం కవులు, గాయకుల రక్తంలో ఇంకా సజీవంగానే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సందర్భంలో పడిదం రాజేందర్ పాటకు స్థానం దక్కడం, తెలంగాణ గిరిజన%-%గ్రామీణ కవులకు నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని సాహిత్య వర్గాలు అభిప్రాయపడ్డాయి. "ఈ పాట గద్దరన్న జ్ఞాపకాన్ని మరింత కాలం ప్రజల్లో నిలబెడుతుంది. ప్రజా సాహిత్యం జీవించి ఉందనే సాక్ష్యంగా నిలుస్తుంది" అని కవి రాజేందర్ హృదయపూర్వకంగా పేర్కొన్నారు

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు





గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 25 నిజం చెబుతాం గూడూరు మండలంలోని భూపతి పేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో భూపతి పేట రైతు వేదికలో నిర్వహించిన బతుకమ్మ ఐదవ రోజు సంబరాలలో పాల్గొన్న గ్రామ పెద్దలు కుందరపు వెంకన్న జనగాం రమేష్, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ఆడపడుచులు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది. కుందరపు వెంకన్న, జనగాం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల ప్రతీక అయిన బతుకమ్మ పండుగ మహిళలకు అతి ఇష్టమైన పండగ అని ఈ తొమ్మిది రోజులలో ప్రతి రోజు ఒక ప్రత్యేకమైన పూల బతుకమ్మ జరుపుకోవడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సట్ల లక్ష్మి, కోలా యాకయ్య,ధోనికెళ్ల రాజు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ఆడపడుచులు,మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బంజార,లంబాడీల తీజ్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర..



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 25: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లి గ్రామంలో లంబాడీ సోదర సోదరీమణులు బంధు మిత్రులతో కలిసి ఎంతో ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ పండుగకి ముందే ప్రతి గిరిజన తండాలో, ప్రతి గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ తీజ్ పండుగ జరుపుకుంటారు. బంధు మిత్రులంతా కలిసి వారి యొక్క సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ జరుపుకునే తీజ్ పండుగ కార్యక్రమానికి నన్ను కూడా ఒక్క కుటుంబ సభ్యుడిగా ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలి

**- ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలి**

**- అత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలి**

**- బ్యాంకర్ల సమావేశం లో సూచించిన భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 25: రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందేశం ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1221.72 కోట్లు కాగా అందులో 136.74 కోట్లు రుణ లక్ష్యం సాధించారన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, ఎడ్యుకేషన్, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతు వేదికలు ఉన్నాయని ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలని అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో వీధి వ్యాపారులకు రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ ఇదే దిశగా రుణాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. విద్యారుణాలు అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళశక్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి సెంటర్స్ ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిదంగా రుణాలు పొందిన లబ్ధిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, జిల్లా అధికారులు, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి మరియు బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో 2004 పదవ తరగతి బ్యాచ్ నూతన కమిటీ ఎన్నిక

**- గ్రామంలో ఘనంగా సమావేశం -**

**విద్యాభివృద్ధి కోసం కృషి**

**నూతన అధ్యక్షుడు మోగులోజు నరేంద్రా చారి**





నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 25 నిజం న్యూస్అమీనాబాద్ గ్రామంలో 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సంఘం తమ భవిష్యత్తు కార్యకలాపాల కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గ్రామంలో నిర్వహించిన ఈ సమావేశంలో మొత్తం 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో మోగులోజు నరేంద్రా చారి అధ్యక్షుడిగా, చీర రమేష్ ఉపాధ్యక్షుడిగా, చిప్ప రాజ్‌కుమార్ ప్రధాన కార్యదర్శిగా, ధార కృష్ణంరాజు కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన కమిటీ సభ్యులు విద్యార్థులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కొత్త కమిటీ గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేస్తుందని పూర్వ విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## డీఎస్పీగా ఏటూరునాగారం యువకుడు ప్రవీణ్





ఏటూరు నాగారం సెప్టెంబర్ 25(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(%ఝూాజ%) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 105వ ర్యాంక్ సాధించిన విషయం తెలిసిందే. ఆయనకు మల్టిజోన్-1లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(%ఖ్సూా%) పదవి కేటాయించింది. ప్రవీణ్ ప్రస్తుతం యూపీఎస్సీ మెయిన్స్ కూడా రాసి ఆ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.

## కోడితి మాట్ తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా అంగోత్ సందీప్ నాయక్



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 25 నిజం న్యూస్ ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గం లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,జాటోత్ సదర్ లాల్,కో కన్వీనర్ తేజావత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో కోడితి మాట్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా అంగోత్ సందీప్ నాయక్ ,కో కన్వీనర్ గా గుగులోతు రాంచందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సలహా దారులు జాటోత్ బాలు నాయక్,గుగులోతు బాలు నాయక్,మండల జాక్ నాయకులు బాధవత్ బాలకిషన్ నాయక్,భూక్య వెంకన్న నాయక్,లకావత్ ప్రవీణ్ నాయక్, గుగులోతు సుమన్ నాయక్,మంగళవారిపేట గ్రామ లంబాడి జె ఏ సి అధ్యక్షులు మూడు వీరన్న నాయక్,కోడితి మాట్ తండా లంబాడి జాక్ నూతన కమిటీ గుగులోతు నరేష్ నాయక్, గుగులోతు వినోద్ నాయక్, భూక్యా వెంకన్న, మాలోతు గణేష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్, భూక్యా అన్వేష్ నాయక్, గుగులోతు తరుణ్ నాయక్,దారావత్ రాజు నాయక్, గుగులోతు సతీష్ నాయక్, భూక్యా వీరన్న నాయక్, గుగులోతు కిషన్ నాయక్,మాలోత్ యాకుబ్ నాయక్,లేవుడ్యా రాములు నాయక్, లావుడ్యా కృష్ణ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ ఏటూరు నాగరంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్



ఏటూరు నాగారం సెప్టెంబర్ 25(నిజం న్యూస్)ఏటూర్ నాగారం ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ దబ్బకట్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆహ్వానం పలుకుతూ సన్మానించడం జరిగింది ఉపాధ్యాయ బృందం శ్రీ పోదాం కృష్ణ ప్రసాద్ నల్లబోయిన కోటయ్య భానుతో శ్రీనివాస్ నల్లబోయిన సమ్మయ్య రామారావు మరియు కేశవరావు అలాగే ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొట్టే రవి పాల్గొన్నారు

## ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయలలో ఘనంగా బతుకమ్మవేడుకలు



బయ్యారం:సెప్టెంబర్.25. (నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం దసరా ఉత్సవాల సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెవిన్యూ,పంచాయతీ రాజ్ యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట,పాటలతో సందడి చేశారు. అనంతరం మహిళలతో కలిసి ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం,తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. పూలనే పూజించి దేవతలుగా కొలుస్తున్న ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ,మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## మక్కలకు మద్దతు ధర ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 25 (నిజం న్యూస్) మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు తీసుకువచ్చిన మొక్కజొన్నలను ఈరోజు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది ఒక క్వింటాకు 1800నుండి 2000 వరకు కొనుగోలు జరుగుతుంది కావున ఇటు రేటును మార్కుపేడు సంస్థ ద్వారా క్వింటాకు 3000 వేల రూపాయలు కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. రైతులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొని కోతుల బెడదనుండి మరియు పందుల బెడద నుండి రైత మొక్కజొన్నలు కాపాడుకుంటూ వచ్చి తీరా మార్కెట్కు వచ్చేలోపు రేటు తక్కువగా ఉండటం వలన నిరాశ చెందుతున్నాడు మొక్కజొన్నకు సరైన రేటు లేకపోవడం వలన రైతు నిరాశ చెందుతున్నారు.. కావున కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు కలిసి మొక్కజొన్న రైతులకు కింటాకు 3000 రూపాయలు హెచ్చించి కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇనాం సిస్టం తోటి రైతులకు సరైన రేటు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మహబూబాబాద్ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది ఈ పరిశీలనలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న. జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ మరియు మొక్కజొన్న రైతులు ఇస్లావత్ వెంకన్న. శీను బానోత్ భద్రమ్మ బానోత్ అంజి గుగులోతు లచ్చిరాం మూడు శీను. రామచంద్ర. రూప్లా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### %-%డీఎంహెచ్ఓ రవి రాథోడ్



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 25(నిజం చెప్పుతాం)తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...అంటూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి మహిళా ఉద్యోగులు ఆడి పాడి సందడి చేశారు. మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు.ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు.డీసీహెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్,తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు లతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు.పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా పండుగ నిలుస్తుందని తెలిపారు.డాక్టర్ చింతా రమేష్ ,డాక్టర్ సుగుణాకర్ రాజు లు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమంగా బతుకమ్మలను తీర్చిన ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి,వైద్యులు డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ గడ్డం రాజు, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస, సిహెచ్ఓ విద్యాసాగర్, డిపిఎంఓ వనాక రెడ్డి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

జడ్చర్ల సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం)పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలుభారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళల ఉత్సాహం, ఆనందంసాంప్రదాయ వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ స్థానిక ప్రజలు, నాయకులు కలిసి ఉత్సవాల వైభవాన్ని ఆస్వాదించారుజడ్చర్ల మండల కేంద్రం సాయి నగర్ కాలనీలో దసరా పండుగ శోభను మరింత అందంగా మలుస్తూ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా



ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో మహిళలు హాజరై, ఆనందంగా ఆడిపాడుతూ పాల్గొన్నార ఉత్సవాలలో పాల్గొన్న మహిళల ఉత్సాహం, భక్తి, ఆనందం ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు పావని గౌడ్ సరిత రెడ్డి లక్ష్మి శ్రావ్య శ్రావణి స్వాతి కవిత వనజ స్వప్న మమత స్రవంతి పటేల్ , పెద్ద సంఖ్యలో పిల్లలు కూడా హాజరై బతుకమ్మ పండుగ వైభవాన్ని ఆస్వాదించారు.

# గని ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల్ల వారసులకు గ్రేడ్ త్రీ క్లర్కులు గా ఇచ్చేందుకు అంగీకారం

రామగుండం సెప్టెంబర్ 25, (నిజం న్యూస్) డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం పై యాజమాన్యం,గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రతినిధుల సంతకాలు.సింగరేణి లో గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు గ్రేడ్ త్రీ క్లర్క్ లు గా నియమించేందుకు యాజమాన్యం అంగీకరించిందని,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.గురువారం హైదరాబాద్ లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో..యాజమాన్యం తో గుర్తింపు సంఘం ఏఐటియుసి జరిగిన ఒప్పందం పై సంతకాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణిలో మైన్ యాక్సిడెంట్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం నాడు గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి ఒప్పందం మేరకు,సంస్థలో ఉన్న టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్ లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయిమెంట్ అనగా సూపర్వైజర్సు గా,టెక్నీషియన్స్ గా అవకాశం కల్పించబడిందని,కానీ నాన్ టెక్నికల్ డిగ్రీ కలిగి ఏదేని ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి డిపెండెంట్ లకి అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారని,ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారని,వారి పిల్లలకు కూడా సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదని,అందువల్ల గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత,వీరి సమస్యను దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ ని చేర్చి యాజమాన్యంతో.. అగ్రిమెంట్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు.ఇది చట్టబద్ధంగా ఉండాలని పారిశ్రామిక వివాదాల చట్టం 12 (3) ప్రకారం త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం గురువారం హైదరాబాదులో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో..యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం నాయకుల మధ్యన అధికారిక వ్రాతపూర్వక ఒప్పందం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా ఎవరైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్కు గురై చనిపోయిన వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా..ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగము కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో అర్హులు ఎవరైనా ఉన్నచో ఇట్టి ఒప్పందం ప్రకారం సర్కులర్ జారీ కాగానే దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.అదె విధంగా సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉన్న ప్రతి డిమాండ్ ను ఇప్పటికే స్ట్రక్చరల్ కమిటీలలో పెట్టి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి అన్ని డిమాండ్లను పరిష్కరించుటకు గుర్తింపు సంఘం కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఇప్పటికే కొన్ని ఒప్పందాలను అమలు చేస్తూ సర్క్యులర్ లను యాజమాన్యం జారీ చేసిందని ఆయన అన్నారు.ఇంకా కొన్ని సర్క్యులర్ లు రావాల్సి ఉన్నాయని, కొన్ని డిమాండ్ల పై కమిటీలు వేసి కమిటీ రిపోర్ట్ ప్రకారం అమలు చేయుటకు యాజమాన్యం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.కనుక గని కార్మికులు ఇట్టి విషయాలను దృష్టిలో ఉంచుకొని గుర్తింపు సంఘంపై విశ్వాసముంచాలని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో.. యాజమాన్య ప్రతినిధులతో పాటు, ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్,కందికట్ల వీర భద్రం,ముస్కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా డేటా ఆధారంగా యూరియా పంపిణీ

### - 6 సొసైటీ కేంద్రాల లో ఒకే రోజు 80 టన్నుల యూరియా పంపిణీ-

మహబూబాబాద్, సెప్టెంబర్.25, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశానూసారం రైతులకు రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారంను సొసైటీల ద్వారా, వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది ద్వారా సమాచారం అందించి గురువారం నెల్లికుదురు మండలం లో ఆరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కేంద్రాల లో 80 మెట్రిక్ టన్నుల యూరియాను ఏకకాలం లో రైతులకు సక్రమంగా పంపిణీ చేయడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమం లో జినుగు మరియన్న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ సి హెచ్. నరేష్, మండల



పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, ఎస్ ఐ సి హెచ్. రమేష్, సమస్త వ్యవసాయ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు, సిబ్బంది , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలీ

### - మహబూబాబాద్ తాసిల్దార్ కు వినతి పత్రం
### -డైలీ వేజ్ వర్కర్ జేపీసీకి కార్మిక సంఘాల మద్దతు

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 25 (నిజం న్యూస్ గురువారం గిరిజన ఆశ్రమ హాస్టల్స్ డైలీ వర్కర్స్ గత 14, రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గిరిజన మంత్రిత్వ శాఖ కనీసం గా పట్టించుకోవటం లేదని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్ విమర్శించారు. జీతాలు తగ్గించే 64 జీవోను వెంటనే రద్దు చేయాలని టైం స్కేల్ ఇవ్వాలని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వర్కర్స్ కు రెగ్యులర్ చేయాలని గత 30 సంవత్సరాలుగా ఎలాంటి హక్కులు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వం వ్యక్తి చాకిరి చేయించుకుంటుందని దిగబడ్డారు ప్రభుత్వం ఇలానే కాలయాపన చేస్తే విద్యార్థులకు అన్నం ఉండకుండా నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ



తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ కుర్ర మహేష్ ఏఐటీయూసి జిల్లా నాయకులు పెరుగు కుమారు రేష పెల్లి నవీన్ సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న డైలీ వర్కర్స్ కాంటినెంట్ వర్కర్స్ నాయకులు భూక్య మహేష్ పెనక ముత్తయ్య తాజుద్దీన్ లింగ హలవతు కల్తి నాగేశ్వరరావు సీతారాములు అరె రమేష్ అక్బర్ చంద్రయ్యతదితరులు పాల్గొన్నార.

# జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఎస్పీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





### - మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.సుధీర్ రామ్నాథ్ కేకన్

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 25 (నిజం న్యూస్) గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఏఎంసీ, ఐసీయూ, గైనకాలజీ, జనరల్ మెడికల్ వార్డ్, అన్ని వార్డులు తిరుగుతూ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలు,తదితర వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసి వైద్య సేవలు అందించాలన్నారు ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని, ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి (ఇన్చార్జి) సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ కలెక్టర్, ఎస్పీలకు వివరించారు ఈ తనికెల్లో కలెక్టర్, ఎస్పీల వెంట (ఇన్చార్జి) సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్, వార్డుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట యూరియా కోసం రైతుల ఆందోళన.

బయ్యారం:సెప్టెంబర్.25.(నిజం చెపుతాం)మండలంలో కౌలు రైతులు, గిరిజనేతర రైతులు,గిరిజన రైతులు పట్టా పాస్ పుస్తకాలు లేనిది అధికారులు యూరియా అందించడం లేదని,పంట తరణం దాటిపోతున్న రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని మండల రైతులు తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ,రెవిన్యూ అధికారులు యూరియా పంపిణీపై ఒకరిపై ఒకరు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నామ బాబురావు,అడిదల వీరభద్రం,మేడి సాగర్,



వెంకట్రాంపురం,బయ్యారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 73వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బయ్యా నవీన్.

బయ్యారం:సెప్టెంబర్.25.(నిజం చెపుతాం)జాతీయస్థాయి 73వ సీనియర్ జాతీయ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు బయ్య నవీన్ ఎన్నికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీలు తమిళనాడు రాష్ట్రంలో ఈనెల 25 నుంచి 29 వరకు జరగనున్నట్లు వారు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గొల్లగూడెం గ్రామానికి చెందిన బయ్య నవీన్ చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి ఎక్కువ కనబరిచేవారు.బయ్యారం మండలం నుండి బాల్ బ్యాట్మెంటన్ జాతీయస్థాయి పోటీలలో ఎంపిక కావడం పట్ల బయ్యారం సీనియర్ క్రీడాకారులు పట్టాభి రామయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్ ,ఇతర సీనియర్ క్రీడాకారులు అభినందించారు. ఇంకా మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు అందించాలని కొనియాడారు.ఈ సందర్బంగా ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు వేజెళ్ల సురేష్,బొంతు శ్రీనివాస్ నవీన్ ని అభినదించారు.



# కంచె చేను మేస్తుంది బీజేపీ ప్రభుత్వ తీరు

### - కోస మృతికి ఘన నివాళి : ప్రవీణ్ జె టోనీ:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 25, (నిజం చెపుతాం)గత మూడు రోజుల క్రితం చత్తీస్గడ్ రాష్ట్రం లోని నారాయణపూర్ జిల్లా అబుజ్గడ్ అడవుల్లో జరిగిన బిజెపి ఎన్కౌంటర్లో మరణించిన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కోస అలియాస్ కడారి సత్యనారాయణ రెడ్డి మృతదేహాన్ని ఆయన గ్రామంలో సందర్శించి భౌతిక కాయానికి తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ప్రవీణ్ జే టోని మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికులకు అండగా, ఆదివాసుల తెగల అభ్యున్నతికి పేత్తందారీ వ్యవస్థ పైన పోరాటం కోసం కన్నవారిని ఉన్న ఊరిని



విడిచిపెట్టి, గత నలభై ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడని, కామ్రేడ్ కోస మృతి తీరని లోటు, గత రెండు సంవత్సరాల నుండి ఆపరేషన్ కగారి పేరుతో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంచే చేను మేస్తున్న తీరుగా ప్రవర్తిస్తుందనిదేశానికి ముప్పుగా ఉన్న టెర్రరిస్టులను విడిచి పెట్టి దేశ పౌరులైన వారిని పేదలకు అండగా ఉన్న వారిని, కార్పొరేట్ విదానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని హతమార్చడం బాధాకరం అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరల్ల నరసింగం, డైరెక్టర్లు కళ్లేపల్లి తిరుపతి రెడ్డి,ఆరేపల్లి బాలు, నాయకులు లింగాల భూపతి, భైరనేని రాము, మునిగిల రాజు, సుద్దాల శ్రీనివాసు, చెన్నమనేని ప్రశాంత్, కడారి సునీల్ రెడ్డి, మిరల శ్రీనివాస్ వేల్పుల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మాడల్ స్కూల్ విద్యార్థినిల కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట సెప్టెంబర్ 25(నిజం చెపుతాం)కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట మాడల్ స్కూల్(ఆదర్శ పాఠశాల) విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జీ గంగాధర్ , ఫిజికల్ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న కే శ్రీనిజ(వల్లంపట్ల),ఎం నిత్య(సోమారంపేట), పి వైష్ణవి(సిరికొండ)లు ఎంపికైనట్లు వారుతెలిపారు.ఈ నెల18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రంలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపిపారు.



ఎంపికైయిన విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్ పర్సన్ గాదె పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వేములవాడ,సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం)వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. అద్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థినులు రంగు రంగుల పూలను సేకరించి, పూలతో బతుకమ్మను పేర్చి, భక్తి శ్రద్ధలతో ఆడుతూ తమ సంస్కృతి వైభవాన్ని



ప్రతిబింబించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలు సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్.ప్రిన్సిపాల్ శరీత్ కుమార్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థినిలు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

చందుర్తి సెప్టెంబర్ 25(నిజం న్యూస్):ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. చందుర్తి మండల కేంద్రం, కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మీ, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక



సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉ ండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.పర్యటనలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాత్యాయిని దుర్గ హెూమం

**- హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో

మచిలీపట్నం బందరు కోటలో వేంచేసియున్న శ్రీ లలితా త్రిపుర సుందరి దేవస్థానంలో గురువారం శ్రీ కాత్యాయిని దుర్గ హెూమం ను ఘనంగా నిర్వహించారు.శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని లోక కళ్యాణార్థం



హెూమాన్ని చేసారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత అమ్మవారికి కుంకుమ పూజ,అర్చన చేశారు.అనంతరం కాత్యాయిని దుర్గ హెూమం ను వేదపండితులు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.పూజా అనంతరం భక్తులకు ప్రసాద్ వితరణ జరిగింది .అమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథీ నినాదంతో ర్యాలీ..






కాకినాడ, సెప్టెంబర్ 25 (నిజం ప్రతినిధి): ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథీ నినాదంతో జిల్లా వాసులందరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. ఏక్ దిన్-ఏక్ ఘంట-ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉ దయం కాకినాడ కలెక్టరేట్ లో స్వచ్ఛత హీ సేవ స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఆర్వో వెంకటరావు ఇతర అధికారులతో కలిసి శ్రమదానం చేశారు. కలెక్టరేట్ ఆవరణాలను శుభ్రం చేశారు. చెత్తను తొలగించి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. స్వచ్ఛతా హీ సేవా స్ఫూర్తితో కనీసం రోజుకో గంటపాటైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టారన్నారు. స్వచ్ఛత హీ సేవ స్ఫూర్తితో జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ప్రదేశాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మన ఇంటితోపాటు పని చేసే కార్యాలయాల పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమన్నారు. మన పరిసరాలను నిత్యం పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా పాటు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మానసిక ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ కాకినాడ సాధనకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలనిఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథీ నినాదంతో జిల్లా వాసులందరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, సీపీవో పీ త్రినాథ్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ పరిశీలన**

చందుర్తి సెప్టెంబర్ 25((నిజం న్యూస్):స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న లిస్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్‌లిలో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.... ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని,



సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిర్మాణాల పరిశీలన...**

వేములవాడ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఆ విద్యాలయంలో టాయిలెట్స్ నిర్మిస్తుండగా, కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- స్వచ్ఛ్ ఉత్సవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**

కాకినాడ, సెప్టెంబర్ 25 (నిజం ప్రతినిధి):ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా రమణ పేట పంచాయతీ పరిధి ఎస్ఆర్ఎంటి గెస్ట్ హౌస్ నుండి సర్పవరం జంక్షన్ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశు భ్రతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. రమణయ్యపేట డంపింగ్ యార్డ్ పరిస్థితి పై కార్యదర్శి పాండురంగారావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి డంపింగ్ యార్డ్ సరిపోతుందా లేదా అని ప్రశ్నించారు. ఈ




కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ,పార్టీ మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్, జనసేన నాయకులు తాటికాయల వీరబాబు, రామిశెట్టి సునీల్, తురగా సంతోష్, కాళ్ల శీను, పంచాయతీ సిబ్బంది సతీష్, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాపవరంలో ఆరోగ్య శిబిరం-132 మందికి ఆరోగ్య పరీక్షలు

నిజం చెపుతాం బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 25: తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కాపవరం గ్రామంలోహెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద కొంకుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ జి. విజయలక్ష్మి పర్యవేక్షణలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు,ఆరోగ్యవంతమైన మహిళలు,శక్తివంతమైన కుటుంబం ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్ చికిత్స మరియు విస్తృత అవగాహన కల్పించారు.ప్రజలకు మధుమేహం,రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు,పీఎంజయ్, మహిళాఆరోగ్యం,కంటి ఆరోగ్యం, మధుమేహం,రిస్క్ ఫ్యాక్టర్స్ గురించి వివరించారు.అలాగే రబీస్,బీపీ,హెచ్ బి టెస్టులు నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 132 మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, వారిలో 120 మంది ఆరోగ్యంగా ఉన్నట్లు తేలింది. మిగిలిన వారికి అవసరమైన వైద్య సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి కొట్టు సత్తిబాబు,కొట్టు



చక్రారావు,నూతి నాగబాబు,కొండేటి రవి,కర్రి వీరయ్య,సత్యంశెట్టి వెంకటరమణ హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్స్ సూపర్వైజర్ నూకరాజు,ఎం ఎల్ హెచ్ పి జి శ్రీవిద్య,ఏం సుశ్మిత,ఏ సరిత,ఏ శ్వేత,నీలి దుర్గ,ఏఎన్ఎం,ఆషాలుమరియు అంగనవానికి వర్కర్స్ పాల్గొన్నారు

# బాల్య వివాహానికి పాల్పడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదు ఎస్సై శివకుమార్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 25 మమ్మద్ నగర్ మండలంలో జరిగిన సంఘటన మగ్దూంపూర్ గ్రామానికి చెందిన అబ్బాయిని అదే గ్రామానికి చెందిన అమ్మాయిని బలవంతంగా వివాహం




చేయడం జరిగిందని నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేయడం జరిగింది మరియు ఎస్ఐ శివకుమార్ ఎవరికైనా చట్ట ప్రకారం బాల్య వివాహానికి పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు

# బూర్గుల్ గ్రామంలో మద్యపానం నిషేధం

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 25మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బూర్గుల్ గ్రామంలో గురువారం రోజున మద్యం అమ్మినవారికి ఒక్క లక్ష రూపాయలు జరిమానా విధించడం జరిగింది గ్రామస్తులు అందరూ కలిసి గ్రామ పెద్దలు గ్రామ యువకులు అక్కచెల్లెళ్లు మద్యం తాగి యువకులు చాలా చెడిపోతున్నారని తాగిన మత్తులో మతిస్థితం కోల్పోతున్నారని తల్లిదండ్రుల ఆవేదన చేస్తున్నారు మరియు గ్రామ పెద్ద భాస్కర్ రెడ్డి గ్రామ సమక్షంలో తీర్మానం చేసినట్టు ఎవరైనా సరే మద్యం అమ్మినవారికి లక్ష జరిమానా విధించడం జరుగుతుందని తీర్మానం చేయడం జరిగింది మరియు ఈ సమక్షంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది



# ఉప్పల్ మినీ శిల్పారామం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- దసరా బతుకమ్మ పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు**
**- సారీస్ ఆఫ్ ఇండియా మేళ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో నవరాత్రి బతుకమ్మ దసరా సంబరాలు సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత చీరలు సందర్శకులకు అందుబాటులో ఉ న్నాయి. పోచంపల్లి, బందీని, భాగల్పూరి, సోలాపూర్, హ్యాండ్ బ్లాక్ తస్సార్ బనారస్ మొదలైన చేనేత చీరలు అందుబాటులో ఉ న్నాయి. సందర్శకులు అధిక సంఖ్య లో పాల్గొని చేనేత కళాకారులుప్రోత్సహించ



వలసినదిగా శిల్పారామం అధికారులు కోరుతున్నారు గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కిన్నెరా కూచిపూడి నాట్య అకాడమీ గురువు కిన్నెర శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కుంభ హారతి,పూజ నృత్యం, తుల్జాజీ, ప్రదోష, అలివేలు మంగ, అష్టలక్ష్మి భో శంభో, మామవతు శ్రీ సరస్వతి, అయిగిరినంది, అంబ శాంభవి మొదలైన అంశాలను తీక్షిత, అధ్య, తనుశ్రీ, వినత, అక్షయ, చైత్ర,కుసుమ, కీర్తన మొదలైన అంశాలను ప్రదర్శించారు.

# 44 వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి 44 జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న ఎనిమిది మంది కి తీవ్ర గాయాలయ్యాయి.బస్సు డ్రైవర్





ఆజాగ్రత్తగా నడపడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఢీకొన్న బస్సు....నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళు తోంది. ఈ ఘటనలో 8మందికి గాయాలు అయినట్లు డిచ్ పల్లి ఎస్.ఐ.షరీఫ్ తెలిపారు.బస్సులో మొత్తం 27 మంది ఉన్నరని,గాయపడిన 8 మందిని 108 అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించిన్నట్లు ఎస్.ఐ. పేర్కొన్నారు.

# మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా చర్యలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ ( ఈస్ట్ ) లో 10 లక్షల రూపాయలతో కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ డిజిఎం సతీష్ మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు

**- అన్న ప్రసాద వితరణ చేసిన బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జెట్ట కిషోర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 25 ( నిజంచెపుతాం)ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి నాల్గవ రోజు గురువారం సందర్భంగా అమ్మవారు భక్తులకు కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ%శీ%



కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జట్ట కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చిలుకానగర్ మహిళా సోదరీమణులతో బిఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాలకు భారీగా బయలుదేరిన కార్పొరేటర్ బన్నాల గీత





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం) బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు లో జరిగే బతుకమ్మ సంబరాలకు చిలుక నగర్ మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా బయలుదేరిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు వద్ద జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న “బతుకమ్మ సంబురాలు” కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా బయలుదేరడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని, యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగని, దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు పెద్దఎత్తున మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

# మియాపూర్ రఫా డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగి హత్య

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్‌లోని రఫా పునరావాస కేంద్రంలో సందీప్ (39) అనే రోగి బుధవారం రాత్రి హత్యకు గురయ్యాడు. ఏపీలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సందీప్ డ్రగ్స్‌కు అలవాటు పడి గత 8 నెలలుగా చికిత్స తీసుకుంటున్నాడు, అదే సెంటర్‌లోనే నెల రోజులు గా చికిత్స పొందుతున్న నల్గొండకు చెందిన ఆదిల్, బార్సాస్‌కు చెందిన సులేమాన్ కలిసి సందీప్



పై దాడి చేసి దారుణ హత్యకు పాల్పడ్డారు, మాదకద్రవ్యాలకు బానిసలు కావడంతో సందీప్, ఆదిల్, సులేమాన్ రఫా పునరావాస కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ముగ్గురి మధ్య గొడవ జరగడంతో సందీప్‌పై ఆదిల్, సులేమాన్ దాడిచేసి చంపినారు..నిందితులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.... నిందితులిద్దరూ పోలీసుల అదుపులోకీ తీసుకోవడం జరిగింది....

# శ్రీ శ్రీ శ్రీ కాత్యాయిని దేవీ అవతారం

**- సబ్బండ వర్గాల ప్రజలకు అనుగ్రహం.**

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - దసరా ఉత్సవాలు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో లింగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి మండపం లో మరబోయిన అనిల్ కుమార్ యాదవ్, రవి కుమార్ యాదవ్ కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలపై అనుగ్రహం ఉండాలని మనసారా కోరుకున్నారు.



# పేదోని కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

**- ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్..**
**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్..**

మాడ్గుల సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం): మండలంలోని ఇండ్లు లేని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని ఇందిరమ్మ కలలు కన్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రములో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలిన సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే విధంగా మొదటి దాపాగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందన్నారు.ఇందిరా గాంధీ నినాదం (ఘర్, కాపడా, ఖానా)ఇల్లు, తిండి, బట్టలు ప్రతి పేదవాడికి ఉండాలనేది ప్రభుత్వం కనీస భాద్యత అని గారిబి హటావో (పేదరిక నిర్మూలన) అనే నినాదం కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆనాడే పిలుపు నిచ్చారన్నారు. రాష్ట్ర పరిస్థితి అంత బాగాలేకున్నా ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేసిందన్నారు.గత పది సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు మంజూరు చేయలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా పార్టీలకు



అతీతంగా అందరికి ఇండ్లు ఇవ్వాలని, ఎక్కడ అవకతవకలకు అవినీతి తావులేకుండా పారదర్శకంగా ఉండే విధంగా పూర్తి భాద్యత నాయకుల పై,అధికారుల పైన ఉందన్నారు.గ్రామాలల్లో ఇండ్లు లేని వారు అధైర్య పడొద్దని గ్రామ పెద్దల, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నేత్రుత్వంలో అందరికి ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ నియమ నిబంధనలతోనే ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, గృహ నిర్మాణ శాఖ ఎఇ ప్రృథ్విరాజ్, పంచాయతీ కార్యదర్శి రాంమోహన్ రెడ్డి, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నకిలీ ఆర్టిస్ట్ ల సభ్యత్వం తొలగించాకే ఎన్నికలు నిర్వహించాలి : తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర కమిటీ.

సోమాజిగూడ, సెప్టెంబర్ 25(నిజం చెప్తాం): తెలంగాణ సినిమా లో పక్క రాష్ట్రం నుండి వచ్చిన వారి ఆధిపత్యం పెరిగిపోయిందని, సినిమా రంగంలో కూడా తెలంగాణ, ఆంధ్ర విభజన జరగాలని, నకిలీ సభ్యుల వ్యవహారం తేల్చినాకే, వారి సభ్యత్వం తొలగించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి,అధ్యక్షుడు లారా, కార్యదర్శి మోహన్ బైరాగి తో కలిసి తెలంగాణ క్రాంతి దళ్ నేతలు పృథ్వి రాజ్, విఠల్ లు మాట్లాడారు.తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో దాదాపు పదేళ్ల నుండి ముగ్గురి ఆధిపత్యం వల్ల మిగతా తెలంగాణ ఆర్టిస్ట్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆ ముగ్గురు బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఆర్టిస్ట్ లు కానివారికి వందల్లో నకిలీ సభ్యత్వాలు ఇచ్చారని, ఆ నకిలీ సభ్యత్వాల వ్యవహారం తేల్చే వరకు ఈ నెల 28 న నిర్వహించాలనుకుంటున్న ఎన్నికలను ఆపెయ్యాలని, లేదంటే తీవ్ర నిరసన ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ ఆర్టిస్ట్ ల మీద ఇకనుండి ఆంధ్ర వారి పెత్తనం ఉండదని, వారి తాటాకు చప్పుల్లాకు భయపడేది



లేదన్నారు.అన్ని పదవులు ఆంధ్ర వారికేనా. తెలంగాణ వారికి ఒక్క పదవి ఇవ్వలేదన్నారు, చిత్రపురి కాలనీ పై వాలిన గద్దలను తరిమి కొడతామని తెలిపారు.అందరిని సంఘటితం చేస్తూ ఇకనుండి పోరాటం చేస్తామని అన్నారు.28 వ తేదీన ఎన్నికలు ఎలా జరుపుతారో చూస్తామని హెచ్చరించారు.ఆంధ్ర పెత్తందార్లను ఆనాటి ఉద్యమం లోనే తరిమేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, తుల్జా రెడ్డి,గోవిందరాజు,భద్ర, నర్సింగ్, రాకేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నివాళులు అర్పించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

షాద్ నగర్ సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం )బీ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ఠ పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో చిత్రపటానికి బీజేపీ నాయకుడు గూడూరు నారాయణ్ రెడ్డి కార్యకర్తలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ “పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రవేశపెట్టిన అంత్యోదయ సిద్ధాంతం అంటే చివరి మనిషి ముందుకు రావడం. పేదలు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు, కూలీలు, రైతులు లాంటి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించడం ఆయన కల. నేటి రాజకీయాలకు ఆయన చూపిన దార్శనిక ఆలోచన స్ఫూర్తి.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయ్ గారి స్ఫూర్తితోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రతిపాదించారు. పేదల కోసం ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, జనధన్, పీఎం%-%ఆవాస్, పీఎం%-%కిసాన్, డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలు అంత్యోదయ ఆలోచనకు ఆచరణ రూపాలు.ఉపాధ్యాయ్ గారి ఏకాత్మ మానవవాదం మన దేశానికి ప్రత్యేకమైన ఆర్థిక%-%సామాజిక మార్గదర్శక తత్వం. ఇది కేవలం సిద్ధాంతం కాదు, సమాజానికి సమగ్ర అభివృద్ధి అందించే ఆచరణాత్మక మంత్రం. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మన దేశం నిజమైన అర్థంలో సమగ్ర, సమానతా సమాజంగా రూపుదిద్దుకుంటుందిలి.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి మనకు ఒక స్మరణ దినం మాత్రమే కాక, ప్రేరణా దినం కూడా. ఆయన ఆలోచనలను ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి జీవితంలో ఆచరణలో పెట్టడం ద్వారానే దేశం ముందుకు సాగుతుంది” అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.



# పటేల్ నగర్‌లో రూ.5.30 లక్షలతో శివరేజి పైప్‌లైన్ పనులు ప్రారంభం

అంబర్‌పేట్ : సెప్టెంబర్25( నిజం చెపుతాం ) అంబర్‌పేట్ నియోజకవర్గంలోని పటేల్ నగర్ %-% రాజయ్య గల్లీలో సుమారుగా రూ.5.30 లక్షల నిధులతో చేపట్టిన శివరేజి పైప్‌లైన్ పనులను ఈరోజు గౌరవనీయులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే , కార్పొరేటర్ మరియు స్థానిక బస్తీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించి, అనంతరం పటేల్ నగర్ రాజయ్య గల్లీలో పర్యటించారు. పర్యటన సందర్భంగా వారు స్థానిక ప్రజలతో మేళవించి, బస్తీలో నెలకొన్న సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్షించారు.వీధిదీపాల లోపాలు, విద్యుత్ వైర్ల సమస్యలు, విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల వల్ల ఏర్పడుతున్న ప్రమాదాలను పరిశీలించిన ఎమ్మెల్యే గారు, సంబంధిత శాఖల అధికారులను వెంటనే పిలిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవస్థలు ఉండకూడదని అన్నారు.ఈ



కార్యక్రమంలో జీఎం శ్రీధర్, డి జి ఎం విష్ణు వర్ధన్, ఏ ఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, రమేశ్, జిహెచ్ఎంసి సిబ్బంది నరసింహ, విద్యుత్ శాఖ సిబ్బంది సాయి, ఎస్ ఎఫ్ ఏ సిబ్బంది భాస్కర్, ఆర్టికల్చర్ శాఖకు చెందిన లక్ష్మణ్, బి ఆర్ ఎస్ అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు

# చెన్నైలోని నటుడు జయం రవి ఇంటికి వేలం నోటీసు

ప్రముఖ తమిళ నటుడు జయం రవి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఇంజంబాకంలో నివసిస్తున్న ఆయన ఇంటిని ఓ ప్రైవేట్ బ్యాంకు వేలం వేయడానికి సిద్ధమైంది. తీసుకున్న రుణానికి సంబంధించిన వాయిదాలు చెల్లించకపోవడంతో, బ్యాంకు అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులు అంటించారు. ఈ ఘటన కోలీవుడ్‌లో సంచలనంగా మారింది.ఈ ఇంటి కోసం జయం రవి (అసలు పేరు రవి మోహన్) ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకున్నాడు. అయితే నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించడంలో విఫలమయ్యాడు. దీంతో బకాయిలు రూ.7.60 కోట్లకు పైగా పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించాలని గతంలో ఎన్నోసార్లు గుర్తుచేశామని, అయినా ఆయన నుంచి స్పందన రాకపోవడంతోనే ఈ చర్యలు తీసుకున్నామని బ్యాంకు వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం.

# మాడ్గుల పిఎసిఎస్ తనిఖీ





**- రంగా రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా రాణి..**

మాడ్గుల సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం):మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషారాణి మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారితో కలిసి గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ కార్యాలయ సిబ్బందికి యూరియా పక్కదారి పట్టకుండా నేరుగా రైతులకు అందజేయాలని ఆమె సూచించారు.అనంతరం నల్లచెరువు గ్రామంలోని రైతుల పొలాలలో పత్తి పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అందులో భాగంగా పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు నిబంధనల మేరకు నిర్వహించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకునిచ్చే పండుగ ఆడపడుచుల అపురూప పండుగ.





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. బతుకమ్మ.... బతుకునిచ్చే పండుగ ఆడపడుచుల అపురూప పండుగ. ప్రపంచంలో దేవున్ని పూలతో పూజచేస్తె, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులనే దేవతగా పూజించే అతి గొప్ప పర్వదినం బతుకమ్మ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య చందానగర్ సర్కిల్ -21 ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో డీసీ శ్రీమతి శశిరేఖ, కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణఆచార ,సంస్కృతి,సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల రిజర్వేషన్ జీవో ను అగ్రవర్ణాలు అడ్డుకునే కుట్ర



సోమాజిగూడ, సెప్టెంబర్ 25(నిజం చెప్తాం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చే జిఒను అడ్డుకొనేందుకు అగ్రవర్ణాలు కుట్ర చేయడం దుర్మార్గమైన చర్య అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి అన్నారు. ఇప్పటికే జిఒ రాకముందే బిసిల రిజర్వేషన్లపై రెడ్డి సామాజికవర్గానికి చెందిన మాధవరెడ్డి, మల్లమ్మ కోర్టును ఆశ్రయించడం దారుణమన్నారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ఇవ్వాలని గతంలో వైఎస్ఆర్కు వినతిపత్రం ఇచ్చిన బిసిలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పలు బిసి సంఘాల సమావేశంలో వారు మీడియాతో మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం దశాబ్దాలుగా బిసిలు సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారని, దాని ఫలితంగా సిఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకొన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆగమేఘాల మీద హైకోర్టు మెట్లు ఎక్కి బిసిల రిజర్వేషన్లు అడ్డుకొంటున్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం బిసిలు చేసే పోరాటం నేరమా? అని ప్రశ్నించారు. 60శాతం బిసిలు ఇప్పటికే 18శాతం తక్కువ వాటా పొందుతున్నారని, 8 శాతం ఉన్న అగ్రవర్ణాల జనాభా 10శాతం రిజర్వేషన్లు పొందుతున్నారని పేర్కొన్నారు. అగ్రవర్ణ సామాజికవర్గం వాటాను బిసిలు అడగటం లేదన్నారు. జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వాలని పోరాడుతున్నారన్నారు. అయినా, అగ్రవర్ణాలు జిఒ విడుదలకాకముందే హైకోర్టులో పిటిషన్లు వేసి రిజర్వేషన్లను అడ్డుకోవాలని ప్రయత్నించడం అన్యాయమన్నారు. బిసిలు రాజకీయంగా ఎదిగేందుకు అగ్రవర్ణాలకు ఇష్టం లేనట్టు కనిపిస్తున్నదని విమర్శించారు. 48 గంటల్లో అగ్రవర్ణ సామాజికవర్గం సమావేశమై, బిసిలు రిజర్వేషన్లు అడ్డుకోవద్దని నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిసిలు ఓటు బ్యాంకు ద్వారా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో నగర సంఘం అధ్యక్షులు శేఖర్ నగర, ప్రొఫెసర్ భాగయ్య, నేతలు మురళి, పరశ
హనుమండ్లు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం...






గండిపేట,సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం): ఇండియన్ ఫార్మాస్యూటికల్ తెలంగాణ బ్రాంచ్ ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం ను సెప్టెంబర్ 25న జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. 2025 సంవత్సరానికి థీమ్ ఆరోగ్యం గురించి ఆలోచించండి, ఫార్మసిస్ట్ గురించి ఆలోచించండి, ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. మాధవరెడ్డి ఐ పి ఏ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లను ఎదుర్కోవడంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత గురించి చర్చించారు. ముఖ్యఅతిథిగా ఫార్మర్ డైరెక్టర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డి. హనుమంతరావు, ఫార్మర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి వి అప్పాజి, వైస్ చైర్మన్ కమలా నెహ్రూ, పాలిటెక్నిక్ హైదరాబాద్, ఫార్మర్ ప్రిన్సిపాల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఏవి శ్రీకాంత్ మాట్లాడుతూ. ప్రజారోగ్యం ఔషధాల భద్రత మరియు సమర్థవంతమైన వినియోగం వంటి విషయాలపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఫార్మసిస్టులు ఆరోగ్య సంరక్షణలో ఒక ముఖ్య భాగమనీ పేర్కొన్నారు. సిహెచ్ కార్తీక్, శివ చైతన్య డ్రగ్ ఇన్స్పెక్టర్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, డాక్టర్ కే సత్యన్నారాయణ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నాట్కో రీసెర్చ్ సెంటర్ డాక్టర్ టీ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పోశారు మట్టి మరిచారు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురం మరియు అమరవరం గ్రామాల మధ్య వాగు ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మించింది కానీ దాన్ని పట్టించుకునే అధికారులే లేరు ఈ మధ్యనే ప్రజలు అధికారులకు విన్నవించుకోగా మట్టి పోసినారు కానీ ఈ మధ్యలో వచ్చిన వర్షాలకు మట్టి కొట్టకపోయి యధావిధిగా రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు ఎప్పుడు ప్రజలు అమర వరం మరియు యాతవాకిల నుండి హుజూర్నగర్ కు ఎప్పుడు రద్దుగా ఉండే ఈ బ్రిడ్జి ప్రజలు బైకులు వేసుకొని పోవాలంటే కింద పడి దెబ్బలు పలుకుతున్నాయి మరియు వర్షాలు వచ్చినప్పుడు రాకపోకలు పూర్తిగా బంద్ అవుతున్నాయి కావున ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఆ బ్రిడ్జికి మరమ్మత్తులు చేయించాలని శ్రీనివాసపురం మరియు అమరవరం యాతవాకిల ప్రజలు అధికారులును వేడుకుంటున్నారు కావున అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ ఆ బ్రిడ్జికి మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# శ్రీ వారాహి అమ్మవారి విగ్రహం గ్రామోత్సవ వేడుక...



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో కొలువై ఉన్న శ్రీ విజయ దుర్గ దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారు శ్రీ కాత్సాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేక పూజలు ఈనెల 27 శనివారం రోజున ఆలయ ప్రాంగణంలో శ్రీ వారాహి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నారు. ప్రతిష్టించనున్న వారాహి అమ్మవారి విగ్రహానికి ఆలయ పూజారి ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠించనున్న అమ్మవారి విగ్రహాన్ని భక్తజనులు పరిరభక్తజనులు తరలిరాగా నేరేడుచర్ల పట్టణ పూరవీధులలో భాజా భజంత్రీలతో అమ్మవారిని స్తుతిస్తూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్ సభ్యులు కొణతం రాంరెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి , కర్రీ కర్రీసూరిబాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, వీరయ్య, బాల వెంకటేశ్వర్లు సంకల మధ్య సత్యనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకి కళ్యాణ లక్ష్మి పథకం వరం. ఎమ్మెల్యే



నాగారం సెప్టెంబర్ 25. నిజం చెపుతాం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం పేద ఇంటి ఆడబిడ్డలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా ఎంఆర్సి భవనంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో ఆనందం నింపేందుకే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహార్లు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సరైన న్యాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో నిరుపేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దాఆర్ లు హరి కిషోర్ శర్మ శ్రీకాంత్, ఎంఈఓ ప్రభాకర్, నాయకులు ఆకుల బుచ్చిబాబు, తోడుసు లింగయ్య, కన్నెబోయిన వెంకట బిక్షం, నాతి వీరమల్లు,పానుగంటి నరసింహారెడ్డి, ఎర్ర యాదగిరి, యాలమకంటి సోమయ్య, భయ్యం వెంకన్న, శ్రీను, ముకుంద రెడ్డి, నాతి వెంకన్న, దశరథ, రాం రెడ్డి, మోహనరెడ్డి, ఆకుల ప్రతాప్,సైదులు, వలి, సాయి కుమార్, పరుష రాములు, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ దేవినవరాత్రులలో భాగంగా పట్టణ అరవైశ్యసంఘం ఆద్వర్యములో వాసవీ మందిర్ లో కాత్యాయనీ అవతారములో వున్న వాసవీమాతకికుంకుమపూజ, లక్ష్మిగణపతి హెూమం, నవగ్రహ హెూమం పూర్ణాహుతి తదుపరి మంగళ నీరాజనం తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి నర్సింహా రావు , పోలిశెట్టి లక్ష్మి నర్సింహారావు , ఓరుగంటి నాగేశ్వరరావు .ఈగ కోటేశ్వర్ రావు, వంకాయల పద్మ నరసింహారావు ,మాశెట్టి చిరంజీవి .పోలిశెట్టి వెంకటేశ్వర్లు , ఆరేటి వెంకటలక్ష్మి ,బూర్లె ప్రతాప్ ఎం. గణేష్,డి.దయాకర్ ఆర్ హరినాథ్ బాబు సిహెచ్అనంత రాముల పి .శోభారాణి, ఎంఇందిర మరియు అధిక సంఖ్యలో భక్తురాండ్రు పాల్గొన్నారు

# మసీదు అభివృద్ధికి ఎర్ర యాదగిరి చేయూత

**- 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



నాగారం సెప్టెంబర్ 25. నిజం చెపుతాంప్రాంత ప్రజల మతపరమైన అవసరాలపై విశేష శ్రద్ధ చూపుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి మరో ముందడుగు వేశారు. నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో మసీద్ అభివృద్ధి కోసం ఆయన 50వేల రూపాయలు స్వయంగా వచ్చి ఆర్థిక సహాయం గురువారం అందించారు. ముస్లిం సోదరుల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించినా ఎర్ర యాదగిరి మసీద్ అభివృద్ధి పనులు వేగముగా పూర్తయ్యేలా ఈ సహాయం అందజేయడం మసీద్ అభివృద్ధితో మరింత సౌకర్యవంతంగా ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ప్రజల సౌకర్యాలకు మొదట ప్రాధాన్యం మతం, కులం, వర్గం అన్న తేడా లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తాను. ప్రత్యేక మతపరమైన ప్రార్థన స్థలాల అభివృద్ధి ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుంది అందుకే ఈ సహాయము అందించడం ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రా%శీ%రెడ్డి, లక్ష్మీకాంత్, శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు అవిలయ్య, రావుల సత్తయ్య, జనార్ధన్,యాట భాస్కర్, వల్లాల రామయ్య, చుక్క మల్లేష్, వెంకటయ్య, సురేష్, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వెనుజువెలాలో భారీ భూకంపం

వాయువ్య వెనిజులాను 6.4 తీవ్రతతో భూకంపం కుదిపివేసిందని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. బుధవారం రాత్రి 10:21 గంటల ప్రాంతంలో (స్థానిక సమయం) ఈ ప్రకంపనలు( సంభవించాయి. దీంతో ప్రజలు పరుగులు పెట్టారు. 10.0 కి.మీ లోతుతో భూకంప కేంద్రం 9.75 డిగ్రీల ఉత్తర అక్షాంశం, 70.94 డిగ్రీల పశ్చిమ రేఖాంశం వద్ద ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మీడియా నివేదికల ప్రకారం, భూకంప కేంద్రం రాజధాని కారకాస్‌కు పశ్చిమాన 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న జులియా రాష్ట్రంలోని మెనే గ్రాండే పట్టణానికి సమీపంలో ఉంది.

# రామాపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం.

**- అంగన్వాడి టీచర్ చింతమల్ల ప్రీతి.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం ఏడో వార్డులో అంగన్వాడీ కేంద్రం లో గురువారం వెయ్యి రోజుల పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లిపాలు యొక్క విశిష్టత గురించి బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు వివరించడం జరిగింది తల్లి పోషక ఆహారంతో బిడ్డలకు పాలు మరిన్ని వస్తాయని పిల్లల బలంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ ప్రీతి అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా బతుకమ్మ వేడుకల సంబరాలు



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:స్పందన జూనియర్ కళాశాల %డ%న్యూ అరబిందో డిగ్రీ కళాశాల లో విద్యార్థులు ఘనంగా బతుకమ్మ వేడుకలుపట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల న్యూ అరబిందో డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటిబతుకమ్మ పండుగ వేడుకలనుఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందమైన బతుకమ్మలను పేర్చి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి, అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు నాగప్రసాద్, లింగారెడ్డి , శ్రీనివాస చారి, ప్రభాకర్ ,నగేష్ ,సతీష్ శ్రీధర్ , రేణుక , సైదిరెడ్డి, కళాశాల సిబ్బంది సుజాత భవానిలు పాల్గొన్నారు .

# యాక్సిడెంట్ లో కాలు కోల్పోయిన కేశవరపు శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం అందించిన రాపోలు నవీన్ కుమార్.



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం జానల్ దిన్న గ్రామపంచాయతీ పరిధిలోని కార్పెంటర్ పనిచేసుకొనే కేశవరపు శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం యాక్సిడెంట్ జరిగినది హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స తరువాత నెల క్రితం తన కుడి కాలుని తొలగించిన విషయం తెలుసుకొని గురువారం హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలుఅందించనున్న దసరా పండగ సందర్భంగా తన కూతురికి కొత్త బట్టలుస్వీట్స్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం లో నవీన్ కుమార్ మాట్లాడుతూ మన చేసే చిన్న సాయం వలన, ఈ ప్రపంచం ఏమి మారిపోదు, కానీ సాయం పొందిన వారి ప్రపంచం, కచ్చితంగా మారుతుంది, ఆ ప్రపంచంలో మీ స్థానం ప్రత్యేకంగా మిగులుతుంది అని కాబట్టి దాతలు ముందుకు వచ్చి శ్రీనివాస్ కుటుంబానికి సహాయం చెయ్యాలి అని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు దాతలు నుండి సహాయం కావాలి అని తనకు ఎవరైనా రోబోటిక్ కాలు తీసుకోవడానికి సహాయపడగలరు అని అభ్యర్థించారు ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, సారెడ్డి సుబ్బారెడ్డి, ఒగ్గు రవి, పాల్గొన్నారు.

# 317 బాధితులకు న్యాయం చేయండి.



టి.ఆర్.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్. సెప్టెంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఈనెల 16 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు 190 ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులను తాత్కాలికంగా డిప్యూటేషన్ విధానం పై బదిలీ చేస్తామని చెప్పడం అసంబద్ధమైన ప్రక్రియ అని, కావున ఉద్యోగ ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన బదిలీ చేసే విధంగా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం 2022 సంవత్సరంలో విడుదల చేసిన 317 జీవో వలన ఎందరో స్థానికులైన తెలంగాణ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు, స్థానికేతర జిల్లాలకు కేటాయించబడి, అనేక అవస్థలు పడుతున్నారని, అట్టి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీళ్లు,నిధులు, నియామకాలు అనే నినాదంతో జరిగిన తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని, కానీ తదనంతరం ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 317 జీవో విడుదల చేసి తీరని అన్యాయం చేసిందని, దానివల్ల చాలా మంది ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు, ఎన్నో అవస్థలు పడి , కుటుంబాలకు దూరంగా భారమైన బతుకులు బతుకుతున్నారని, అదేవిధంగా ఎందరో మంది ఆవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలను కూడా మనం గమనించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన 317 జీవో జారీ వలన జరిగిన లోపాలను సవరించి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 16వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన 190 ఉత్తర్వులు కూడా ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన కాకుండా, తాత్కాలిక ప్రాతిపదికన 2 లేదా 3 సంవత్సరాలు ఇతర జిల్లాలకు డిప్యూటేషన్ విధానంలో బదిలీ చేస్తానని చెప్పడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉత్తర్వులు 190 లో కూడా అనేక లోపాలు ఉన్నాయని, ఉమ్మడి జిల్లాలలో పనిచేసే ఉపాధ్యాయులకు, 317 జీవో వలన తన స్థానిక జిల్లాలకు కేటాయించబడని సందర్భంలో ఈ ఉత్తర్వులు వర్తించవని చెప్పడం,అదేవిధంగా 317 జీవో వలన ఒక జిల్లాకు కేటాయించబడిన ఉద్యోగి, కేటాయించబడిన జిల్లాలో పదోన్నతి పొందినట్లయితే కూడా ఈ ఉత్తర్వులు వర్తించవని పేర్కొనడం సమంజసం కాదని, కావున ఉద్యోగ ఉపాధ్యాయులను తాత్కాలికంగా బదిలీ చేసే ఉపశమనం కలిగించే బదులు, శాశ్వత ప్రాతిపదికన, స్థానికత ఆధారంగా బదిలీ చేసి అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ తోపాటు, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భూమన్న, గౌరవాధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు తాళ్ల చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు నరసయ్య, దత్తాత్రి, భూమేష్, నవీన్ కుమార్, ప్రవీణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## దుర్గామాత వైభవం 60 మంది స్వాములతో 11 రోజుల నిత్యాన్నదానం



సెప్టెంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ): నిర్మల్ జిల్లా బెంబర్తి గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద గత ఏడేళ్ల నుంచి దుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం మాల ధరించే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈసారి సుమారు 60 మంది భక్తులు మాల ధరించారు.ఈ సంవత్సరం ఉత్సవాల్లో ప్రత్యేకంగా 11 రోజుల పాటు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని 11 మంది భక్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ, ఉదయం, సాయంత్రం భక్తుల సందర్శన ఎక్కువగానే ఉంది. ఈ కార్యక్రమాలను దుర్గామాత కమిటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.దాతల సహకారం:ఉత్సవాల నిర్వహణకు అనేకమంది దాతలు తమ సహకారాన్ని అందించారు: అరిగెల సాయక్క సాయన్న కుమారులు (ముత్యం %డ% మోహన్) దుర్గామాత విగ్రహాన్ని కొనుగోలు చేశారు. వీరు మొదటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు పూజా సామాగ్రిని కూడా సమకూర్చారు. యాటకారి జ్యోతి మల్లన్న దుర్గామాతకు వెండి హారాన్ని కొని ఇచ్చారు. ఏనుగు సుభద్ర బాజరెడ్డి వెండి కిరీటాన్ని ఖరీదు చేసి ఇచ్చారు. దిలావర్పూర్కు చెందిన దాసరి ప్రియ గంగ సాగర్ వెండి దుర్గామాత మూర్తిని కొనుగోలు చేసి ఇచ్చారు.ఇంకా కొందరు భక్తులు తమకు తోచిన విధంగా చందాల రూపంలో సహాయం అందించారు. దాతలందరి సహకారంతో బెంబర్తి దుర్గామాత కమిటీ ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

# నృత్యం చేసి ఉత్సాహ పరిచిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- పోచమ్మ ఆలయానికి రూ. 30,000/- విరాళం అందజేత**



బోథ్ సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం) సోనాల మండలంలోని సూర్య నగర్ సాకేర గ్రామంలో గల దుర్గాదేవి ఆలయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం పోచమ్మ ఆలయాన్ని దర్శించుకొని రూ. 30,000/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సాకేర ఎస్సి కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే ను మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సదానంద్, సురేందర్ యాదవ్, దివాకర్ రెడ్డి, అభిలాష్, మెడిచేల్మా ప్రవీణ్, ఈశ్వర్, బాబులాల్, రూప్చంద్ తదితరులు ఉన్నారు.

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం)బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని, విస్తృత అవగాహన ద్వారా సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్సీఇ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం)పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు. పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) కార్యక్రమం అమలుపై గురువారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలువురు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభూ నాయర్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పీఎం జన్ మన్ కింద ఆధార్ కార్డుల నమోదు, ఆయుష్ కార్డులు, జన్ ధన్ ఖాతాల వినియోగం, పక్కా గృహాల నిర్మాణం, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే స్థల సేకరణ, మౌలిక వసతుల నిర్మాణ పురోగతి అంశాలను వివరంగా తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, పీఎం జుగా, దర్తి ఆబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని చెప్పారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్వాడీలు, వసతి గృహాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా అర్రెల్లి మల్లేష్ ను సన్మానించిన .ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ నేతలు

అదిలాబాద్ సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం ) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అడ్వకేట్ అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో వారి నివాసంలో కలిసి శాలువతో సన్మానించిన అనంతరం వారు సంతోషం వ్యక్తం చేస్తూ సామాజిక వర్గాల ఉద్యమాలలో మరియు రాజ్యాంగబద్ధ హక్కులపై పాలు అంశాల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగిన ఉన్నత విద్యావంతుడైన ఆరెల్లి మల్లేష్ ను నియమించడం పట్ల గౌరవ జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు, సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుద్దాల గంగన్న మాదిగ, %వీజుఖీ%



జిల్లా నాయకులు రామెల్లి గోవర్ధన్, ఏ రాజు, శివకుమార్ మాదిగ, కల్లెపెల్లి గంగ మల్లేష్ మాదిగ, సంగర్తి అశోక్ కొల్హారి దత్తాద్రి, రామెల్లి ప్రకాష్ గజ్జెల రవిఅశోక్, పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన బామ్ని కె ఆణిముత్యాలు



లోకేశ్వరం,సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామంలోని ఇద్దరు ఎంబిబిస్ సీటు సాధించారు. బ్యాగరి విజయ రవి దంపతుల కూతురు స్నేహలత నాగర్ కర్నూల్ లోని గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతోనే ఎంబిబిఎస్ సీటు సాధించినట్లు ఆమె తెలిపారు. పార్తే లక్ష్మీ గంగాధర్ దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ కరీంనగర్ జిల్లాలోని రామగుండం గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ హనుమండ్లు బైంసా టౌన్ మున్నూరు కాపు అధ్యక్షులు మల్లేష్ తో కలిసి బామ్ని కె గ్రామంలోని మున్నూరు కాపు సంఘంలో గురువారం శాలువాతో సన్మానించారు. ఎంబిబిఎస్ లో సీటు సాధించిన స్నేహలత మరియు మనోజ్ కుమార్ లకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన ఆణిముత్యం

నేరడిగొండ సెప్టెంబర్ 25(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని కోరిటికల్ –బి గ్రామంలో గల మాజీ సర్పంచ్ బర్ధవల్ శ్రీనివాస్ కుమార్తె బర్ధవల్ శ్రీజకు ఎంబిబిఎస్ సిటు రావడంతో కోర్టికల్ గ్రామం లో శ్రీజను గ్రామ వాసులు పొగడ్తలతో ముంచెత్తారు పల్లెటూరు వాసికి మొదటి సారి ఎం బి బిఎస్ సిటు రావడంతో శ్రీజ గొప్ప డాక్టర్ గా ఎదిగి ప్రజలకు సేవచేయాలని గ్రామస్తులు అన్నారు మథుర లబాన సమాజనికి చాలా గర్వాంగా ఉందని నేరడిగొండ మండల బి ఆర్ ఎస్ నాయకులు సబ్లె సంతోష్ అన్నారు



# నిమ్స్ లో చికిత్స పొందుతున్న దుర్గం రాజన్నను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం న్యూస్)
కడెం మండలం పెద్ద బెల్లల్ గ్రామానికి చెందిన దుర్గం రాజన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి దుర్గం రాజన్న పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



# కేశవపట్నం లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





**- 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు,1 మాక్స్ స్వాధీనం.**
**- చదువు పై ఉన్న ప్రాధాన్యతను తెలియజేసిన జిల్లా ఎస్పీ.**
**- ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం.**
**- విద్యార్థులను చదువుకునేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచన**
**- వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి.**
**- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ**
**- సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.**
**- 160 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు.**
**- పాల్గొన్న 20 మంది మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది**
**- నార్కోటిక్ డాగ్ రోమ తో గంజాయి పై తనిఖీ**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

ఇచ్చోడ సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం)ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉదయం ఐదు గంటల నుండి 160 మంది సిబ్బందితో ఉట్నూర్ అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు, ఒక మ్యాక్స్ వాహనం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కై తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామానికి చేరుకోని ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, మొదటగా గ్రామాన్ని అధికారులతో కలిసి తిరిగి విద్యార్థులకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించాలని, చదువు వలన భవిష్యత్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ఒకే గ్రామం నుండి గత ఐదు సంవత్సరాలలో 90 కేసులు నమోదు అయ్యాయని, ఇక నుండి సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. గ్రామంలో నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించడం జరుగుతుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవత్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పెక్ట్ షీట్లను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా కలప రవాణాను, చెట్లను నరికి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు వి పురుషోత్తం, వి సాయన్న, ఎల్ శ్రీకాంత్, ఇమ్రాన్, డి రాధిక, పూజ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ సెప్టెంబర్ 25,(నిజం చెపుతాం) ఇచ్చొడ మండల కేంద్రానికి చెందిన ఎండి అకీల్ గురువారం ఏర్పాటు చేసిన ఎండి ఫ్యాషన్ హౌస్ ప్రవేటు షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి అకీల్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, ముండే పాండురంగ్, సాబీర్, సుభాష్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కైలాష్ టేక్కడిని టెంపుల్ దర్శించుకున్న టీఎస్ ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ చవాన్

నేరడిగొండ సెప్టెంబర్ 25(నిజం చెపుతాం) బోథ్ మండలం లోని కైలాష్ టెక్డి టెంపుల్ కి, టీఎస్ ఎన్పి డి సి ఎల్ చీఫ్ ఇంజనీర్ వరంగల్ అయినటువంటి చవాన్. తన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. ఆలయం అందాలను చుట్టూ ఉన్న పకృతి ని కుటుంబ సభ్యలతో చూసి మురిసి పోయారు తిరిగి వెళ్ళే



సమయం లో బాబేర తండా గ్రామం నందు విద్యుత్ సరఫరా గురించి ఊరి వాళ్ళతో చర్చించడం జరిగింది. చవాన్ సానుకూలంగా స్పందించారు. చీఫ్ ఇంజనీర్ చవాన్ ని ఊరి పెద్దలు అత్మారాం నాయక్, దత్తు కారో భారీ, నందు మరియు జైతురం ఉప సర్పంచ్ బాబులల్, రూపచంద్.శాలువాతో సత్కరించడం జరిగింది బాబేర గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# ఆర్జీయూకేటీ నారీ శక్తి కార్యక్రమంలో ఉపకులపతి, ఎస్.ఐ కీలక సూచనలు

సెప్టెంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం ) ఆర్జీయూకేటీ, బాసరలో నారీ శక్తి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య ఎ.గోవర్ధన్, బాసర ఎస్.ఐ. శ్రీనివాస్, ఏ.ఎస్.ఐ. శ్యామ్యూల్ పాల్గొన్నారు. ఎస్.ఐ. శ్రీనివాస్ సైబర్ క్రైమ్ వల్ల కలిగే ఆర్థిక, మానసిక, సామాజిక నష్టాలను విద్యార్థులకు వివరంగా చెప్పారు. ఉపకులపతి ప్రసంగిస్తూ, విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని, తద్వారా మోసాల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. విద్యార్థులు చట్టంలోని సెక్షన్లపై పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని సందేశం ఇచ్చారు. మొబైల్ ఉపయోగిస్తున్నప్పుడు పొరపాటున కూడా సైబర్ నేరగాళ్లు పంపే లింకులను క్లిక్ చేయవద్దని ఉపకులపతి హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో ఏ.ఐ. సాంకేతికత పెరగడం వల్ల డీప్ మార్ఫింగ్ చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో కనిపిస్తున్నాయని, వీటిని నిజమని నమ్మవద్దని చెప్పారు. ప్రముఖుల వీడియోలలో వారు చెప్పిన విషయాలను మార్చి మోసగాళ్లు ఆ వీడియోలను వాడుతున్నారని, అవి చూడడానికి ఆయా ప్రముఖులు సమాజానికి సందేశం ఇస్తున్నట్టుగానే ఉన్నప్పటికీ, వాటిని నమ్మి ప్రజలు మోసపోతున్నారని



అన్నారు. వీటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండి తమ చుట్టుపక్కల వారిని, బంధువులను జాగరూకులను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్స్ సంగీత, సంతోషి, సుమేర, దీపాళి, ఆర్జీయూకేటీ, బాసర కల్చరల్ కమిటీ కన్వీనర్ డా.కె.రాములు, డీన్ సైన్స్ హుమానిటీస్ డా.విఠల్, కమిటీ సభ్యులు సిరసాని పవన్ కుమార్, శ్వేత, అనూష, శ్రీవిద్య, సృజన, ప్రవళిక, నాగలక్ష్మి, సారిక నారీ శక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని బతుకమ్మ సంబురాల ద్వారా మహిళా శక్తి గొప్పతనాన్ని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**- పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారుఅర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. గుండాల మండల పరిధిలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం తనను భావోద్వేగానికి గురిచేసిందని ఎమ్మెల్యే అన్నారు.
ప్రజల కోసం చేసిన పనులకు వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని, గత పాలకులు పేదల ఇళ్లపై శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం రూ. 22,500 కోట్లను ఇందిరమ్మ ఇళ్ల కోసం కేటాయించి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమమే అజెండాగా ముందుకు సాగుతోందని చెప్పారు.పినపాక నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరు చేయగా, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సుతో అదనంగా మరో 1,000 ఇళ్లు మంజూరైనట్లు ఆయన వివరించారు. మొత్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.ఇళ్లతో పాటు పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉచిత విద్యుత్, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలతో పాటు రైతులకు పంట రుణ మాఫీ, వడ్ల బోనస్, రైతు భరోసా పెట్టుబడి సహాయం పెంపు వంటి నిర్ణయాలను ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు.మణుగూరు మండలం 14 పంచాయతీల్లో 250 మందికి ఇళ్లు మంజూరైనట్లు, ఇంకా అర్హులందరికీ దశల వారీగా ఇళ్లు ఇవ్వబడతాయని పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లేమి...?**
**- సీసీ రోడ్ల నిధులు దుర్వినియోగం**
**- పనులను త్వరగా పూర్తి చేయాలి**
**- రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్**
**- మున్సిపల్ కమిషనర్ కు వినతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు, సెప్టెంబర్ 25 : (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మున్సిపా లిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల నిర్మాణా ల్లో నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్లు కచ్చితంగా పాటించాలని, రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనుల పురోగతిని వారు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లేమి కనిపిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు షబానా విలేకరుల తో మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సిబ్బంది వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చూడాలన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా కమిషనర్‌లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.అలాగే మునిసిపా



లిటీలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ పరికరాల వాడకం వంటి లోపాలతో సెంట్రల్ లైటింగ్ పనులు సాగుతున్నాయని, దీనికి కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తి కారణమని పేర్కొన్నారు. మరోవైపు సిసి రోడ్డు పనులలో అధికా రులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొందరి అండదండలతో నాసి రకంగా పనులు జరుగుతున్నాయని,ఈ పనులపై విచారణ జరిపించి గుత్తేదారులు, ఏఈపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాసిర కంగా అభివృద్ధి పనుల ను చేపట్టి ప్రజాధనం వృథా చేస్తే స హించేది లేదని, హెచ్చరించారు.త్వరలోనే క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, మున్సిపల్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించే లా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు బొడ్డు సౌజన్య, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజత,కన్నాపురం వసంత, డాకూరి సౌజన్య, బాడీష పార్వతి,కన్నాపురం శైలజ తదితరులు పాల్గతదితరులు

# దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు..

పాలేరు, రాయిగూడెం. సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గ యూత్ కమిటీ సభ్యులు విగ్రహం దాత ఎన్నబోయిన కృష్ణారావు కమిటీ సభ్యులు నంబూరి నరేష్, వడ్డెబోయిన నాగబాబు, ముద్ర బోయిన నాగబ్రహ్మం, కాలింగ్ అశోక్, గోగుల వెంకటేష్, కోసూరి ఉపేందర్, లింగం మహేష్ బోయిన కిరణ్, బోయన నాగరాణి, కోసూరు అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి కల్లూరు నుండీ ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవే మార్గంలో వెళ్ళుతూ మార్గమధ్యలో యున్న వైరా మండలం కే జి సిరిపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే తోపాటు సర్వీస్ రోడ్ మరియు స్టేజి పినపాక నుండి దాచాపురం వరకు యున్న రోడ్లను పరిశీలించిన గౌరవ రెవెన్యూశాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్టేజి పినపాక నుండి కేజీ సిరిపురం వరకుగల రెండు కిలోమీటర్ల మేరగుంటలు పడ్డ రోడ్డు రిపేర్ చేయాలని గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులకు సూచించిన పొంగులేటి ఖమ్మం నుండి వేంసూరు వరకు రైతులకు ఇబ్బంది లేకుండా ఇరువైపులా సర్వీస్ రోడ్డు మంజూరు చేసామని తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం



వెంకట నర్సిరెడ్డి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ నాయకులు మచ్చా బుజ్జి కూరాకుల ప్రసాద్ మొక్కాగోపాలకృష్ణ వీరయ్య, కూరాకుల రాంబాబు సుల్తాన్ శ్రీను గరిడేపల్లి వెంకటేశ్వర్లు తడికమల్ల బాబు జమీల్ గోపాల్,కిరణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న సేవా దళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి

సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజక వర్గం,చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామ లో అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల ప్రకారం,ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమం లో భాగంగా ఈ రోజు బెండాలపాడు గ్రామ పంచాయితీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సూచనల ప్రకారం అశ్వారావుపేట నియోజక వర్గ సేవా దళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ఆధ్వర్యంలో



ఈ రోజు 25.09.2025న,ఒక గొప్ప కార్యక్రమానికి నాంది పలికారు ఒక గంట సేపు శ్రమదాన కార్యక్రమం ఉ,08.00 నుంచి 09.00 గంటలవరకు శ్రమదాన కార్యక్రమం నిర్వహించిన సేవా దళ్ ప్రధాన కార్యదర్శిఈకార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ పంచాయితీ కార్యదర్శి రోహిత్ మండల నాయకులు మల్లం కృష్ణయ్య అంగన్వాడి టీచర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వరంలా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు.

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోష కిరణాలు.**

పాలేరు, కూసుమంచి. సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్)పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు.పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు.గురువారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 92 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారుగా 29లక్షల 73,000/- రూపాయల విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.సీఎంఆర్ఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా



నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐలమ్మ నగర్‌లో దసరా శరన్నవరాత్రులు

**- అంగరంగ వైభవంగా 11 రోజులు**
**- 11 అవతారాల సాక్షిగా హంసవాహనంపై తెప్పోత్సవం ప్రత్యేక ఆకర్షణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు: సెప్టెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని ఐలమ్మ నగర్ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ కనకదుర్గ సహిత పెద్దమ్మ తల్లి జీవాలయం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే నూతన అలంకరణ కాత్యాయనీ దేవి ప్రతి సంవత్సరం ఎప్పుడు దసరా నవరాత్రులు అంటే తొమ్మిది రోజులే ఉంటాయి ఈ సంవత్సరం మాత్రం 11 రోజులు 11 అవతారాలతో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిస్తూ..దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రెండో తారీకు మణుగూరు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో కనకదుర్గ సహిత పెద్దమ్మతల్లి జీవాలయం నందు ఆలయానికి ఉత్తరానగల తటాకంలో(నేరెళ్ల చెరువులో) హంస వాహనంపై తెప్పోత్స కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులు దసరా రోజు సాయంత్రం ఐదు గంటల నుండి



నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమానికి (జలవిహార్) అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఐలమ్మ నగర్ లోని ఉత్సవ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# ముదిగొండ పిహెచ్సీలో ప్రత్యేక మానసిక వైద్య శిబిరం.

పాలేరు, ముదిగొండ. సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక మానసిక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ శిరీష రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు అందజేశారు. అలాగే మానసిక వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణాదేవి, ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సిఎచ్ఓ మధుసుధణరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు మానసిక



ఆరోగ్యంపై సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు పేర్కొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

సెప్టెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి కిసాన్ మోర్చారాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త సంఘ సంస్కర్త అర్థశాస్త్రవేత్త రాజకీయ





నాయకుడు భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగంచేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అని కిసాన్ మోర్చారాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ సిరిపురపు ప్రసాద్ బిజెపి మండల అధ్యక్షుడు భూక్యరమేష్ నిమ్మటూరి రామారావు గుగులోత్ రాంబాబు సిరుపరపుగోపాలరావు వందనపు సుబ్బు కిరణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ

పాలేరు, నేలకొండపల్లి. సెప్టెంబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో, వారి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు కలిసి వారి చేతులు మీదుగా చిర్ర బిక్షం కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు, పేద, అతి పేద, సామాన్యులకు ఆరోగ్యపరంగా వారి అవసరాల నిమిత్తం ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎంతో తోడ్పాటు ఇచ్చేయని వారి కళ్ళలో ఆనంద కిరణాలు చూసామని, ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖ



సంతోషాలతో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిడేపల్లి రామారావు, వివిధ గ్రామాల్లో చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటితోపాటు పరిసర.. ప్రాంతాల శుభ్రపరచుకోవాలి






**-సిఆర్పిఎఫ్.. ఐజి విపుల్ కుమార్..**

చర్ల సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం) ఇంటితోపాటు గ్రామ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సి ఆర్ పి ఎఫ్ ఐ జి విపుల్ కుమార్ అన్నారు సత్యనారాయణపురంలో సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ త హీ సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా సత్యనారాయణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లోని పిచ్చి మొక్కలను రోడ్లపై చెత్తను శుభ్రపరిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ కావడం వల్ల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉందన్నారు మహాత్మా గాంధీ కన్న కలలు గ్రామాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డిసిఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డి. సిఆర్పిఎఫ్. ప అధికారులు. సిబ్బంది. ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారులు సిబ్బంది. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాలం చెల్లిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

తాసిల్దార్, రెవిన్యూ అధికారులు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్భాటకంగా చేపట్టిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు సమక్షంలో స్థానిక మండల విద్యా వనరుల అధికారుల భవనం ముందు గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు.నాగారం మండలానికి మంజూరైన చెక్కులను,జాజిరెడ్డిగూడెం మండలానికి మంజూరైన చెక్కులను ఒకే చోట పంపిణీ కార్యక్రమం నిర్వహించడంతో అధిక సంఖ్యలో నాయకులు లబ్ధిదారులు ప్రజలు హాజరైనారు. పంపిణీ కార్యక్రమం అనంతరం చెక్కులు మంజూరైన మహిళలు ఆనందంతో చెక్కును బ్యాంకు కు తీసుకువెళ్లి డబ్బు తమ ఖాతాలో జమ చేయుచున్న సమయంలో చెక్కుపై ఉన్న డేటును చూసి ఈ చెక్కులు కాలం చెల్లినదని కబురు చెప్పడంతో ఆ మహిళల ఆశలు నిరాశయ్యాయి.దీనికి కారణమైన నాగారం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారుల పనికి ఇదే నిదర్శనంగా పలుమార్లు అవినీతి,




ఆరోపణలు వచ్చినా కూడా అధికారుల తీరుమారలేదు. నాగారం తాసిల్దార్ కార్యాలయంలో పనితీరుపై ఉన్నంత అధికారులు తనిఖీ నిర్వహించి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న ఆయా శాఖల అధికారుల తీరు పట్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు , కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు కోరుతున్నారు

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం**

మునుగోడు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామ పరిధి జోలం వారి గూడ చెందిన దేవుని శివసత్తు జోలం మల్లమ్మ అనారోగ్యంతో ఈరోజు మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం పార్థివ దేహానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ10,000 ఆర్థిక సహాయం చేసినాడు అలాగే ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకుంటూ నివాళులు అర్పించినా సీనియర్ నాయకులు మందుల సాయిలు, బేరి గురుపాదం, ఐతరాజు పర్వతం, గ్రామ శాఖ అధ్యక్షుడు అయిత గోని శేఖర్, కంబల్ల శేఖర్, దండు యాదయ్య,చిరుగామల్ల అంజయ్య, చిరుగామల్ల యాదయ్య, శ్రీశైలం రవి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఎస్సై నిర్లక్ష్యం ..?

ఈ సందర్భంగా రెండు మండలాల లబ్ధిదారులు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ ఎం ఆర్ సి భవనం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే ఎంఆర్ సి భవనంలో చెక్కులు పంచుతుండగా అందరూ లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగా చిన్నపాటి తోపులాట జరగగా బందోబస్తుగా వచ్చిన నాగారం ఎస్సై వారిని నివారించక పోగా ఎం ఆర్ సి భవనం ముందు ఉన్న ఎమ్మెల్యే వాహనంపై కాలు పెట్టి తనకేమి పట్టనట్లుగా కొంతమందిని దగ్గరకు పిలిచి బాతకాని కొడుతుండడం గమనించిన కొంతమంది ప్రజలు, యువకులు, ఎమ్మెల్యే అభిమానులు, కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేశారు. దుండగులు ఎవరైనా ఎమ్మెల్యే పై దాడికి ప్రయత్నం చేస్తే పరిస్థితి ఏమిటని, ఎమ్మెల్యే దళితుడు కాబట్టే ఎస్సై అంత నిర్లక్ష్యం వహిస్తున్నాడని చర్చనీయాంశం అయింది. ఎస్పీ తన బంధువు అని కూడా ఎస్సై కొంతమందితో చెప్పుకుంటున్నాడని, ఆ ధీమాతోనే ఈ విధంగా ప్రవర్తిస్తున్నాడని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే కు సరైన రక్షణ కల్పించాలని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని అభిమానులు ,ప్రజలు , కార్యకర్తలు కోరుకుంటున్నారు.





# భయపెట్టే ఓ చెలియా

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్యరెడ్డి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఓ చెలియా'. కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం నాగరాజశేఖర్‌రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఎస్‌ఆర్‌ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ సినిమాకు రూపాశ్రీ కొపురు నిర్మాత. ఇప్పటికే సినిమా పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్ సినీప్రియులకు చేరువయ్యాయి. ఇటీవల స్టార్ హీరో మంచు మనోజ్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. తాజాగా బుధవారం ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌ను హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. ఈ టీజర్‌ను గమనిస్తే.. హారర్, లవ్, యాక్షన్ జానర్లను మిక్స్ చేసినట్లు అనిస్తోంది. హారర్ కాన్సెప్ట్‌లో చేసిన ప్రేమకథ ఏంటి? మధ్యలోకి ఈ దెయ్యాల కాన్సెప్ట్ ఎలా వచ్చింది? అన్న ఆసక్తికర అంశాలతో ఉత్కంఠభరితంగా ఈ సినిమాను తెరకెక్కించారని తెలుస్తోంది. టీజర్‌లో సురేశ్ బాలా కెమెరా వర్క్, ఎంఎం కుమార్ ఆర్‌ఆర్ హైలెట్ అవుతోంది. ఈ చిత్రానికి ఉపేంద్ర ఎడిటర్‌గా పనిచేశారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.



## సాయిపల్లవికి కలైమామణి అవార్డు

**సాయిపల్లవిని 'కలైమామణి' అవార్డు వరించింది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ఇదొక్కటి కావటం విశేషం. సంగీతం, సాహిత్యం, నాటకం, సినిమా వంటి కళారంగాల్లో సేవలకు గుర్తింపుగా తమిళనాడు ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. 2021, 22, 23 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున మొత్తం 90 మంది కళాకారులకు ప్రభుత్వం 'కలైమామణి' పురస్కారాలను బుధవారం ప్రకటించింది. 2021 సంవత్సరానికి సాయిపల్లవికి ఈ అవార్డు దక్కింది. నటుడు, దర్శకుడు- ఎస్‌జే సూర్య, దర్శకుడు లింగుసామి, నటుడు విక్రమ్ ప్రభు, మణికందన్‌లు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 2023 సంవత్సరానికి సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సహా ఆరుగురికి ఈ పురస్కారం లభించింది. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కేజే ఏసుదాస్‌కు ఎంఎస్ సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. ఈ అవార్డులను అక్టోబర్‌లో ప్రదానం చేస్తారు.**

## భూతం ప్రేతం నుంచి తప్పించుకుంటారా?



యాదమ్మ రాజు, గల్లీబాయ్ భాస్కర్, బిగ్‌బాస్ ఇమాన్యుయేల్, బల్వీర్ సింగ్, గడ్డం నవీన్, పవన్ శెట్టి, రాజేశ్ ధ్రువ, రాధిక అచ్యుత్‌రావు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'భూతం ప్రేతం'. రాజేశ్ ధ్రువ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సృజన ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బీ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఈ మూవీ టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి బుధవారం విడుదల చేశారు. ఈ టైటిల్ చూస్తుంటే హారర్, కామెడీ చిత్రం అని అర్థమవుతోంది. ఇక ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఐదుగురు కుర్రాళ్లు.. భూతానికి, ప్రేతానికి చిక్కినట్టు కనిపిస్తోంది. ఆ భూతం నుంచి ఈ కుర్రాళ్లు ఎలా బయటపడ్డారు? అనే కథను నవ్విస్తూ, భయపెట్టేలా మలిచారని తెలుస్తోంది. మేకర్స్ ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: గిరీష్ హెూతుర్‌బీ కెమెరా: యోగేశ్ గౌడబీ ఎడిటర్: ఉజ్వల్ చంద్రబీ ఆర్ట్: దేవి ప్రకాశ్ శెట్టి.



## 'రంగమ్మత్త' పాత్రను నేను చేయాల్సింది

తెలుగు తెరపై అందంగా మెరిసిన కథానాయికలలో రాశి ఒకరు. ఆమె కెరియర్లో చాలానే సూపర్ హిట్లు ఉన్నాయి. అలాంటి రాశి తాజాగా 'బిగ్ టీవీ'వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "చైల్డ్ ఆర్టిస్టుగా నేను అమితాబ్ .. రజనీకాంత్ .. కమల్ హాసన్ గారితో నటించాను. ఆ తరువాత హీరోయిన్ గా వరుస సక్సెస్ లు చూశాను. చిరంజీవిగారి జోడీగా చేయవలసింది. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు" అని అన్నారు. "పవన్ కల్యాణ్ గారితో 'గోకులంలో సీత' సినిమా చేశాను. అప్పట్లో ఆయన పెద్దగా మాట్లాడేవారు కాదు. మా పాప ఫస్టు బర్త్ డేకి ఇన్వైట్ చేయడానికి వెళితే, ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆయన అంతలా మాట్లాడతారని నేను ఊహించలేదు.

# బాలయ్య, షారుఖ్, మోహన్‌లాల్.. అందరినీ అభినందించిన రామ్ చరణ్

71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలపై టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ ప్రశంసల వర్షం కురిపించారు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్, మాలీవుడ్ వరకు ప్రతిభను గౌరవిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'భగవంత్ కేసరి' బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ స్పందిస్తూ, "భగవంత్ కేసరి చిత్ర బృందానికి జాతీయ అవార్డు వచ్చినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి, సాహు గారపాటి, టీమ్ మొత్తానికి అభినందనలు" అని పేర్కొన్నారు. అలాగే 'జవాన్' చిత్రానికి గానూ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్న బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌ను కూడా చరణ్ అభినందించారు.



"జాతీయ అవార్డుకు అన్ని విధాలా అర్హులైన షారుఖ్ ఖాన్ సర్‌కు అభినందనలు. సినిమా పట్ల మీ ప్రయాణం, మీ నైపుణ్యం, మీ అభిరుచి లక్షలాది మందికి స్ఫూర్తినిస్తాయి. మీరు మరెన్నో మైలురాళ్లు అందుకోవాలని కోరుకుంటున్నాను కింగ్" అని చెర్రీ రాసుకొచ్చారు. భారతీయ సినీ పరిశ్రమకు చేసిన విశేష సేవలకు గానూ ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌పై చరణ్ ప్రశంసలు కురిపించారు. "లెజెండరీ నటులు మోహన్‌లాల్ సర్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చినందుకు శుభాకాంక్షలు. భారతీయ సినిమాకు మీరు చేసిన సేవ అసమానమైనది. ఈ గుర్తింపునకు మీరు పూర్తిగా అర్హులు" అని చరణ్ తెలిపారు.

# కేరళలో జైలర్....



సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'జైలర్'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు సీక్వెల్‌గా ప్రస్తుతం 'జైలర్2' రూపొందుతున్న సంగతి తెలిసింది. తొలి భాగంలో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ పాత్రలు కొనసాగనుండగా..మిగతా పాత్రల్లో ఎవరెవరు మళ్లీ కనిపించనున్నారన్నది ప్రస్తుతానికి రహస్యంగా ఉంచింది చిత్రబృందం. అయితే, ఈ సీక్వెల్‌ను కూడా ఫస్ట్ పార్ట్‌ను రూపొందించిన సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ కోసం ఇటీవలే టీమ్ కేరళకు వెళ్లింది. ఈ సందర్భంగా సినిమా ప్రేక్షకుల ముందుకు ఎప్పుడొస్తుందనే విషయమై హింట్ ఇచ్చి అభిమానులను ఫుల్ ఖుషీ చేశారు రజినీ.

## 'ఓజీ' బుకింగ్స్ ప్రభంజనం.. రిలీజ్‌కు ముందే రికార్డుల వేట

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఓజీ' విడుదలకు రంగం సిద్ధమైంది. రేపు (గురువారం) ఈ సినిమా థియేటర్లలోకి రానుండగా, మరికొన్ని గంటల్లోనే తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలో 'ఓజీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. అభిమానుల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ 'బుక్ మై షో'లో 'ఓజీ' టికెట్ల అమ్మకాలు ప్రభంజనం సృష్టిస్తున్నాయి. గడిచిన 24 గంటల్లోనే ఏకంగా 2.74 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయంటే పవన్ మేనియా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటివరకు మొత్తం మీద సుమారు 6.30 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. ఇదే జోరు కొనసాగితే, వారాంతం నాటికి ఈ సంఖ్య సులభంగా



పది లక్షల మార్కును దాటుతుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా నైజాం ఏరియాలో 'ఓజీ' బుకింగ్స్ ఆల్ టైమ్ రికార్డులను నమోదు చేస్తున్నాయి. కేవలం సింగిల్ స్క్రీన్ బుకింగ్స్‌తోనే ఇటీవల సంచలనం సృష్టించిన 'పుష్ప 2' ప్రీమియర్ టికెట్ల అమ్మకాల రికార్డును 'ఓజీ' సింగిల్ స్క్రీన్స్ బుకింగ్స్‌తోనే బీట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి ప్రీమియర్ షోల బుకింగ్స్ ప్రారంభించగా, నిమిషాల వ్యవధిలోనే షోలన్నీ హౌస్‌ఫుల్ బోర్డులతో నిండిపోయాయి. ప్రీమియర్ టికెట్ ధర రూ. 800 ఉన్నప్పటికీ, తమ అభిమాన నటుడిని గ్యాంగ్‌స్టర్‌గా తెరపై చూసేందుకు అభిమానులు ఏమాత్రం వెనుకాడటం లేదు. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ప్రతినాయకుడి పాత్ర పోషించగా, ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రానికి ఎస్. తమన్ సంగీతం అందించారు.